# సూర్య


జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | గురువారం 24 ఏప్రిల్, 2025 | సంపుటి : 04 / సంచిక : 82/ పేజీలు : 8 / వెల : రూ.5/-




కర్రెగుట్టలపై రెండు రోజులుగా బాంబుల వర్షం..




## భగ్గుమంటున్న ఎండలు..!!

### ఇటు ఎండలు.. అటు వర్షాలు..

- తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి..
- ఓ వైపు తీవ్రమైన ఎండలు దారెత్తిస్తున్నాయి..
- రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో జనం అల్లాడుతున్నారు
- ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి..

2

## రేవంత్ ఒకలా.. మీనాక్షి మరోలా..!

కన్‌ఫ్యూజన్‌లో కాంగ్రెస్ నేతలు



ఇదిగో.. అదిగో.. అన్నారు. కొందరైతే డేట్ కూడా ఫిక్స్ చేశారు. తీరా చూస్తే ఏదీ లేదు. వాయిదాల పర్వం కొనసాగుతూనే ఉంది. తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ ఎప్పుడనేది.. అసలు అంతు చిక్కని ప్రశ్నగా మారిపోయింది. అయితే ఇప్పుడు మీనాక్షి నటరాజన్ కామెంట్స్‌తో మరోసారి కేబినెట్ అంశం తెరపైకొచ్చింది.

## గత ప్రభుత్వం పంచాయతీ నిధులన్నీ..

# నిర్వీర్యం చేసింది

పంచాయతీరాజ్ శాఖను ఇష్టంగా తీసుకున్నా..

బిల్లులు రాకపోయినా పనులు చేసిన గుత్తేదారులకు ఆయన కృతజ్ఞతలు

- గ్రామాలు స్వయం ప్రతిపత్తి సంస్థలుగా ఎదగాలి
- పల్లెల్లో ఉండటమంటే ఇష్టం.. కానీ కుదరలేదు
- అధికారులు కృషితో గ్రామాల్లో వేగవంతమైన అభివృద్ధి సాగుతోంది
- గతంలో చాలా తండాల్లో పర్యటించా..
- అభివృద్ధి చేయాలని నిర్ణయించాం..
- చిన్న పైరవీలు చేసినా చర్యలు తప్పవు : పవన్ కల్యాణ్

**అమరావతి:** గ్రామ పంచాయతీల నిధులన్నీ గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ విమర్శించారు. బిల్లులు రాకపోయినా పనులు చేసిన గుత్తేదారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని సి.కె. కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో పవన్ పాల్గొని మాట్లాడారు. "పంచాయతీరాజ్ శాఖను ఇష్టంగా తీసుకున్నా. గ్రామాలు స్వయం ప్రతిపత్తి సంస్థలుగా ఎదగాలి. పల్లెల్లో ఉండటమంటే ఇష్టం.. కానీ కుదరలేదు. అధికారులు కృషితో గ్రామాల్లో వేగవంతమైన అభివృద్ధి సాగుతోంది. గతంలో చాలా తండాల్లో పర్యటించా.. అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. చిన్న పైరవీలు చేసినా చర్యలు తప్పవు" అని పవన్‌కల్యాణ్ అన్నారు. పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన వారికి ఈ సందర్భంగా సంతాపం ప్రకటించారు.





## ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ...


# కాంగ్రెస్ తీర్మాణం!

ఈ దాడి పాక్ ప్రేరేపితమే అంటున్న విపక్షాలు..

- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ పహల్గామ్‌లోని ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించింది
- పాకిస్తాన్ ప్రేరేపితమని, హిందువులను లక్ష్యంగా చేసుకుని దేశంలో ఉద్రిక్తతలు
- మృతులకు సంతాపం తెలిపిన కాంగ్రెస్, అఖిలపక్ష సమావేశం నిర్వహించాలి
- ప్రజలు శాంతిని కాపాడాలి, ఐక్యంగా నిలబడాలి పిలుపునిచ్చింది
- భద్రతా వైఫల్యాలపై విచారణ జరపాలని డిమాండ్ చేసింది

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ పహల్గామ్‌లోని ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించింది. దీనిని పాకిస్తాన్ ప్రేరేపితమని, హిందువులను లక్ష్యంగా చేసుకుని దేశంలో ఉద్రిక్తతలు రెచ్చగొట్టేందుకు జరిగిన కుట్ర అని పేర్కొంది. మృతులకు సంతాపం తెలిపిన కాంగ్రెస్, అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని, భద్రతా వైఫల్యాలపై విచారణ జరపాలని డిమాండ్ చేసింది.

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానం చేసింది. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపింది. అలాగే ఈ దాడి పాకిస్తాన్ ప్రేరేపితం, హిందువులను లక్ష్యంగా చేసి దేశంలో ఉద్రిక్తతలు ..2లో..



సచివాలయంలో సీఎం చంద్రబాబు

# కీలక సమావేశం..

ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సంబంధిత సాంకేతికతలను సమర్థవంతంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవడం.. పబ్లిక్ సర్వీస్ డెలివరీని వేగవంతం చేసేందుకు అవసరమైన అవగాహనను స్పెషల్ చీఫ్ సెక్రటరీలు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, సెక్రటరీలు, శాఖాధిపతులకు కల్పించే లక్ష్యంతో వర్క్‌షాపు నిర్వహిస్తున్నారు.

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ITE&C డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కీలక సమావేశం జరుగుతోంది. centre for Government Digital Transformation పార్టనర్‌షిప్‌తో 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్' (Artificial Intelligence (AI) and Emerging Technologies for Government Digital Transformation)పై వర్క్ షాప్ నిర్వహిస్తున్నారు. ఇది రెండు రోజుల పాటు జరుగుతుంది. ఈ వర్క్ షాప్‌కు అన్ని శాఖల నుండి అధికారులు హాజరయ్యారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సంబంధిత సాంకేతికతలను సమర్థవంతంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవడం.. పబ్లిక్ ..2వ పేజీలో

## ఉగ్రవాదులకు కలలో కూడా ఊహించని...

# శిక్ష విధిస్తాం..!!


పహల్గాం దాడిపై ప్రధాని మోదీ తొలిసారి ఓ బహిరంగ వేదికపై స్పందించారు. ఉగ్రదాడికి పాల్పడిన వారు భారీ మూల్యం చెల్లించుకుంటారన్నారు.

పహల్గాం ఘటనపై మోదీ స్ట్రాంగ్ వార్నింగ్

ఉగ్రవాది ఎక్కడ నక్కినా సరే వెతికి మరీ శిక్షిస్తాం

- ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్న వారికి
- కలలో కూడా ఊహించని విధంగా శిక్ష విధిస్తాం..
- వారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిక
- పహల్గాం మృతులకు ప్రధాని నివాళులు
- మోదీతో పాటు సభలోని వారంతా ఒక నిమిషం మౌనం
- ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు యావత్ దేశం అండగా ఉంది
- క్షతగాత్రులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది
- ఈ ఉగ్రదాడి కారణంగా ఓ తల్లి కుమారుడిని కోల్పోయింది
- ఓ సోదరికి జీవిత భాగస్వామి దూరమయ్యాడు
- కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతిఒక్కరిలోనూ బాధ, ఆగ్రహం ఉన్నాయి
- ఇది కేవలం పర్యాటకులకు జరిగిన దాడి మాత్రమే కాదు..
- భారత ఆత్మపై దాడి చేసేందుకు శత్రువులు చేసిన సాహసం
- ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తాం..
- యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నా..
- బాధితులకు న్యాయం చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తాం
- ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు దేశం మొత్తం దృఢ సంకల్పంతో ఉంది
- ఉగ్రవాదుల స్వర్గధామాన్ని నిర్వీర్యం చేసేందుకు సమయం ఆసన్నమైంది
- ఉగ్రమూకల వెన్నెముకను 140 కోట్ల మంది విరిచేస్తారు
- మానవత్వాన్ని విశ్వసించే ప్రతిఒక్కరూ మాకు అండగా నిలిచారు
- ఉగ్రవాదంతో భారత ఐకమత్య స్ఫూర్తిని బద్దలు కొట్టలేరు..
- ఉగ్రవాదానికి శిక్ష తప్పదు" అని మోదీ స్పష్టం చేశారు

ఉగ్రవాది ఎక్కడ నక్కినా సరే వెతికి మరీ శిక్షిస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్న



వారికి కలలో కూడా ఊహించని విధంగా కఠిన శిక్ష విధిస్తామన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా బిహార్‌లోని మధుబనిలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా పహల్గాంలో ఉగ్రదాడి గురించి ఆయన ప్రస్తావిస్తూ.. ముష్కరులకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. వారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. తొలుత తన ప్రసంగం ఆరంభంలో పహల్గాం మృతులకు ప్రధాని నివాళులర్పించారు. మోదీతో పాటు సభలోని వారంతా ఒక నిమిషం పాటు మౌనం పాటించి అంజలి ఘటించారు. అనంతరం దాడి గురించి ప్రధాని స్పందించారు. "ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు యావత్ దేశం అండగా ఉంది. క్షతగాత్రులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఈ ఉగ్రదాడి కారణంగా ఓ తల్లి కుమారుడిని కోల్పోయింది. ఓ సోదరికి జీవిత భాగస్వామి దూరమయ్యాడు. కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతిఒక్కరిలోనూ బాధ, ఆగ్రహం ఉన్నాయి. ఇది కేవలం పర్యాటకులకు జరిగిన దాడి మాత్రమే కాదు.. భారత ఆత్మపై దాడి చేసేందుకు శత్రువులు చేసిన సాహసం" అని మోదీ అన్నారు. "పహల్గాం ఉగ్రదాడి వెనక ఉన్నవారు.. కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నా. బాధితులకు న్యాయం చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తాం. ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు దేశం మొత్తం దృఢ సంకల్పంతో ఉంది. ఉగ్రవాదుల ..2వ పేజీలో

# సచివాలయంలో సీఎం చంద్రబాబు కీలక సమావేశం..

**(మొదటిపేజి తరువాయి)** సర్వీస్ డెలివరినీ వేగవంతం చేసేందుకు అవసరమైన అవగాహనను స్పెషల్ చీఫ్ సెక్రటిరీలు, ప్రిన్సిఫల్ సెక్రటిరీలు, సెక్రటిరీలు, శాఖాధిపతులకు కల్పించే లక్ష్యంతో ఈ వర్కుషాపు నిర్వహిస్తున్నారు.

**ఈ వర్కుషాపు ముఖ్యఉద్దేశ్యం..** AI, ML (మిషన్ లెర్నింగ్) ఇంకా పాలనకు సంబంధించి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను ఉన్నతాధికారులు అర్థం చేసుకోడం, వివిధ ప్రభుత్వ రంగాలలో ఉపయోగించే పలు రకాల AI అప్లికేషన్‌లను గుర్తించడం.. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో జనరేటివ్ AIపై అంతర్ దృష్టిని సారించడం.. పాలసీ అంతర్‌దృష్టి కోసం విశ్లేషణలను ఉపయోగించి డేటా ఆధారిత నిర్ణయం తీసుకోవడం గురించి తెలుసుకోవడం తదితర అంశాలపై ఈ వర్క్ షాపు నిర్వహిస్తున్నారు. నిర్మాణాత్మక ఆలోచనలకు అనుగుణంగా AI–డ్రివెన్ గవర్నెన్స్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయడం ఇంకా పైలట్ ప్రాజక్టులను అమలు చేసే దిశాగా చర్యలు తీసుకోవడం.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI), సంబంధిత సాంకేతికతలను సమర్థవంతంగా వినియోగించే వాద్వానీ ఫౌడేంషన్ సహకారంతో నిర్వహించే ఈ వర్కుషాపుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి ఐటి కార్యదర్శి, MEITY & DoT మాజీ సెక్రటరీ ఆర్.చంద్రశేఖర్, DGP హరీష్ కుమార్



గుప్తా, ITE&C Dept. సెక్రటరీ కాటమనేని భాస్కర్ తదితరులు ఈ వర్క్ షాపుకు హాజరయ్యారు.

**ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభోపన్యాసం..** ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల ఆవశ్యకత, పాలనలో వాటి వినియోగంపైన ముఖ్యమంత్రి చంద్రబాబు అధికాకులకు మార్గనిర్దేశం చేశారు. వర్క్‌షాప్‌కు వాద్వాని సెంటర్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సీఈవో ప్రకాష్ కుమార్, డబ్ల్యుజీడీటీ డీన్ కమల్ దాస్‌తో సహ పలువురు నిపుణులు వస్తారని చెప్పారు. గుడ్ గవర్నెన్స్ కోసం ఏఐ సహా నూతన టెక్నాలజీ వినియోగం, పౌర సేవల్లో మెరుగైన ఫలితాలు సాధించడంపై ప్రధానంగా చర్చ జరుగుతుందన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పౌర సేవల్లో టెక్నాలజీ వాడకం, ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలు, వచ్చే ఫలితాలపై కేస్ స్టడీస్ పరిశీలన చేయాలని సూచించారు. ఏయే విభాగాల్లో ఎటువంటి సాంకేతికను వినియోగించవచ్చు, ప్రస్తుతం ఉన్న సమాచారం ఆధారంగా సేవల్ని ఎలా విస్తృత పరచవచ్చు అనే దానిపై ప్రజంటేషన్ ఇస్తామన్నారు. ఏఐ, ఎంఎల్, డీఎల్, చాట్ జీపీటీ, జెమిని, డేటా డ్రివెన్, ఎవిడెన్స్ బేస్డ్ గవర్నెన్స్, ఏఐ ప్లేబుక్, ఏఐ బేస్డ్ పైలెట్ ఐడియాస్ వంటి అంశాలపై ప్రత్యేక సెషన్స్ నిర్వహిస్తామన్నారు. వ్యవసాయం, విద్య, వైద్య, పట్టణాభివృద్ధి సహా వివిధ రంగాల్లో నూతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగాన్ని పలువురు నిపుణులు వివరిస్తారన్నారు. రెండు రోజుల పాటు కొనసాగనున్న వర్క్‌షాప్‌లో మొదటిరోజు కార్యదర్శులు హాజరవుతారని, రెండోరోజు (శుక్రవారం) విభాగాధిపతులు హాజరవుతారని సీఎం చంద్రబాబు తెలిపారు.

### ఉగ్రవాదులకు కలలో కూడా ఊహించని

# శిక్ష విధిస్తాం..!!

**(మొదటిపేజి తరువాయి)** స్వర్గధామాన్ని నిర్వీర్యం చేసేందుకు సమయం ఆసన్నమైంది. ఉగ్రమూకల వెన్నెముకను 140 కోట్ల మంది విరిచేస్తారు" అని ప్రధాని గట్టిగా హెచ్చరించారు. ఈసందర్భంగా భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలియజేశారు. "మానవత్వాన్ని విశ్వసించే ప్రతిఒక్కరూ మాకు అండగా నిలిచారు. వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నా. ఉగ్రవాదంతో భారత ఐకమత్య స్ఫూర్తిని బద్దలు కొట్టలేరు. ఉగ్రవాదానికి శిక్ష తప్పదు" అని మోదీ స్పష్టం చేశారు. ఏప్రిల్ 22న జమ్ముూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు నరమేధానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను చుట్టుముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు.

### ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ

# కాంగ్రెస్ తీర్మాణం!

**(మొదటిపేజి తరువాయి)** రెచ్చగొట్టేందుకు జరిగిన కుట్ర అని పేర్కొంది. ఈ దాడి రెచ్చగొట్టే చర్య అయినప్పటికీ, ప్రజలు శాంతిని కాపాడాలి, ఐక్యంగా నిలబడాలి పిలుపునిచ్చింది.



పర్యాటకులను కాపాడే క్రమంలో ప్రాణాలు కోల్పోయిన స్థానిక పోనీవాలా, గైడ్‌లకు నివాళులు అర్పించింది. దాడి తర్వాత ప్రధానమంత్రి అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం జరపాలని కాంగ్రెస్ పిలుపునిచ్చింది సీడబ్ల్యూసీ వెల్లడించింది. పహల్గామ్‌లో మూడంచెల భద్రత ఉన్నప్పటికీ దాడి జరగడం వెనుక భద్రతా వైఫల్యాలపై సమగ్ర విశ్లేషణ అవసరం మని అభిప్రాయపడింది. రాబోయే అమర్‌నాథ్ యాత్రకు లక్షలాది యాత్రికుల భద్రతను జాతీయ ప్రాధాన్యతగా పరిగణించి, బలమైన, పారదర్శక భద్రతా ఏర్పాట్లు చేయాలి కోరింది. జమ్మూ కాశ్మీర్‌లో పర్యాటకంపై ఆధారపడిన ప్రజల జీవనోపాధిని రక్షించాలని కూడా కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. ఈ విషాదాన్ని బీజేపీ సోషల్ మీడియా విభజన రాజకీయాల కోసం వినియోగిస్తోందని, ఐక్యత అవసరమైన సమయంలో ఇలాంటి పనులు దురదృష్టకరమని విమర్శించింది.

# రేవంత్ ఒకలా.. మీనాక్షి మరోలా..!

### కన్‌ఫ్యూజన్‌లో కాంగ్రెస్ నేతలు

**ఇదిగో.. అదిగో.. అన్నారు. కొందరైతే డేట్ కూడా ఫిక్స్ చేశారు. తీరా చూస్తే ఏదీ లేదు. వాయిదాల పర్వం కొనసాగుతూనే ఉంది. తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ ఎప్పుడనేది.. అసలు అంతుచిక్కని ప్రశ్నగా మారిపోయింది. అయితే ఇప్పుడు మీనాక్షి నటరాజన్ కామెంట్స్‌తో మరోసారి కేబినెట్ అంశం తెరపైకొచ్చింది.**



ఇదిగో.. అదిగో.. అన్నారు. కొందరైతే డేట్ కూడా ఫిక్స్ చేశారు. తీరా చూస్తే ఏదీ లేదు. వాయిదాల పర్వం కొనసాగుతూనే ఉంది. తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ ఎప్పుడనేది.. అసలు అంతుచిక్కని ప్రశ్నగా మారిపోయింది. అయితే ఇప్పుడు మీనాక్షి నటరాజన్ కామెంట్స్‌తో మరోసారి కేబినెట్ అంశం తెరపైకొచ్చింది. మంత్రివర్గ విస్తరణ ఎవరి పరిధిలో ఉంటుందన్న టాపిక్‌పై తెలంగాణలో హాట్‌హాట్ డిబేట్స్ నడుస్తున్నాయి. మంత్రివర్గ విస్తరణ కోసం ఎన్నాళ్లుగానో ఎదురుచూపులు.. అంతకంతకూ పెరిగిపోయిన ఆశావహులు.. కాలం గడిచిపోతున్నా పదవీ కాంక్ష నెరవేరని నాయకుల ప్రయత్నాలకు ఫుల్‌స్టాప్ పడింది. ఇప్పట్లో కేబినెట్ విస్తరణ కష్టమేనన్న సంకేతాలతో కొన్నాళ్లుగా నేతలంతా సైలెంట్ అయిపోయారు. అయితే లేటెస్ట్‌గా మంత్రివర్గ విస్తరణపై రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ చేసిన వ్యాఖ్యలు సరికొత్త చర్చకు తెరలేపాయి. కేబినెట్ విస్తరణ అంశం ముఖ్యమంత్రి పరిధిలో ఉందంటూ పేర్కొనడం చర్చనీయాంశంగా మారింది. ఈ కామెంట్సే ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారాయి. మొన్నటిదాకా కేబినెట్ విస్తరణ అంశం కాంగ్రెస్ హైకమాండ్ చేతిలో ఉంటుందని చెబుతూ వచ్చారు సీఎం రేవంత్ రెడ్డి. పార్టీ కోసం కష్టపడ్డ నాయకులనే మంత్రిపదవి వరిస్తుందని.. ఆ నేతలు ఎవరనేది మాత్రం నిర్ణయించేది అధిష్టానమే పదేపదే చెప్పారు రేవంత్‌రెడ్డి. దీంతో ఖాళీగా ఉన్న ఆరు మంత్రి పదవుల కోసం ఎంతోమంది సీనియర్లు అధిష్టానం పెద్దలను కలవడం, లేఖలు రాయడం జరిగింది. సీనియర్ నేత జానారెడ్డి కూడా హైకమాండ్‌కు లెటర్ రాశారు. రంగారెడ్డి జిల్లాకు ఛాన్సివ్వాలని ఖర్గేకు, కేసీ వేణుగోపాల్‌కు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఇక ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అయితే ఓ అడుగు ముందుకేసి.. తనకు మంత్రి పదవి ఇవ్వకపోతే పార్టీకే రాజీనామా చేస్తానంటూ పార్టీ పెద్దలకే అల్టిమేటం ఇచ్చారు. అలాగే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లానుంచి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొట్టారన్న ప్రచారం జరిగింది. ఇటు నల్గొండ నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సైతం ఢిల్లీ పెద్దలతో లాబీయింగ్ జరిపినట్లు జోరుగా ప్రచారం నడిచింది. ఇలా ఒక్కరేంటి%8%% మంత్రివర్గంలో చోటు దక్కించుకోవాలన్న తపనతో ఎందరో నేతలు హస్తినబాట పట్టారు.మరికొందరు విజ్ఞప్తి లేఖలు ఢిల్లీకి పంపారు. మొత్తంగా కేబినెట్ విస్తరణపై సీఎం రేవంత్ ఒకలా.. తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ మరోలా మాట్లాడటంతో నేతలంతా కన్‌ఫ్యూజన్‌లో పడ్డట్లు తెలుస్తోంది. మరీ ఈ కేబినెట్ విస్తరణ కన్‌ఫ్యూజన్‌పై క్లారిటీ రావాలంటే కాస్త ఆగాల్సిందే..!

### కర్రెగుట్టలపై రెండు రోజులుగా

# బాంబుల వర్షం..

**ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దులో హై-టెన్షన్!**

**ఛత్తీస్‌గఢ్–తెలంగాణ సరిహద్దులో టెన్షన్ వాతావరణం కంటిన్యూ అవుతోంది. కర్రెగుట్టలపై రెండు రోజులుగా బాంబుల వర్షం కురిపిస్తున్నాయి కేంద్ర బలగాలు. మావోయిస్టులు పెద్ద సంఖ్యలో ఉన్నారన్న సమాచారంతో హెలికాప్టర్లు, డ్రోన్లతో దాడులు చేస్తున్నారు. బీజాపూర్ అడవుల్లో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు నక్కినట్లు సమాచారం రావడంతో భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి.**

ఛత్తీస్‌గఢ్–తెలంగాణ సరిహద్దులో టెన్షన్ వాతావరణం కంటిన్యూ అవుతోంది. కర్రెగుట్టలపై రెండు రోజులుగా బాంబుల వర్షం కురిపిస్తున్నాయి కేంద్ర బలగాలు.



మావోయిస్టులు పెద్ద సంఖ్యలో ఉన్నారన్న సమాచారంతో హెలికాప్టర్లు, డ్రోన్లతో దాడులు చేస్తున్నారు. బీజాపూర్ అడవుల్లో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు నక్కినట్లు సమాచారం రావడంతో భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. దాదాపు 1000 మంది మావోయిస్టులను సుమారు 20వేల మంది భద్రతా సిబ్బంది చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. ఈ ఉదయం ధర్మతాళ్లగూడెం అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారు. ఘటనాస్థలంలో భారీగా ఆయుధాలు, మందుగుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. బీజాపూర్ జిల్లా ఊసూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోకి వచ్చే కర్రెగుట్టల కేంద్రంగా అగ్రనేతలు, మావోయిస్టులు పెద్ద సంఖ్యలో ఉన్నారనే సమాచారంతో కేంద్ర పారామిలటరీ బలగాల నేతృత్వంలో ఈ ఆపరేషన్ చేపట్టారు. కర్రెగుట్టలలో దాదాపు 1000 మంది మావోయిస్టులు దాగి ఉన్నట్లు సమాచారం. అగ్రనేత హిడ్మా నేతృత్వంలో వీరంతా అక్కడకు చేరినట్లు తెలుస్తోంది. వీరిలో కమాండర్ స్థాయి నేతలు, మావోయిస్టు అగ్ర నాయకులు ఉన్నట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం వచ్చింది. దీంతో ఈ ప్రాంతంలో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టారు. భీమవరంపాడు, పూజారీ కాంకేర్, పామేడు అటవీ ప్రాంతాల్లో కాల్పుల మోత మోగుతోంది. కూంబింగ్ నేపథ్యంలో కర్రెగుట్ట దండకారణ్యంలోని పలు గ్రామాలకు రాకపోకలను నిలిపివేశారు. రెండు రోజులుగా ఈ కూంబింగ్ కొనసాగుతోంది. మందుపాతరలు అమర్చామని ఇప్పటికే మావోయిస్టులు లేఖల ద్వారా ప్రకటించారు. ప్రజలు ఎవరూ అటవీ ప్రాంతంలోకి రావొద్దని హెచ్చరించారు. దీంతో గాలింపు అత్యంత అప్రమత్తంగా కొనసాగుతోంది. బుధవారం(ఏప్రిల్ 23) 3 వేల మందితో కూంబింగ్ చేపట్టగా.. గురువారం(ఏప్రిల్ 24) ఉదయం అదనంగా మరో 2 వేల మందిని రప్పించారు. దీంతో ఈ 5 వేల మంది భద్రతా సిబ్బంది కర్రెగుట్టల అటవీప్రాంతాన్ని చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. కర్రెగుట్టల ఏరియాను కలిపే గ్రామాలకు రాకపోకలను సైతం బలగాలు మూసివేశాయి. మరోవైపు మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలంటున్న పౌరహక్కుల నేతలు కాల్పులు తక్షణం ఆపేయాలని డిమాండ్ చేస్తున్నారు. తాజా పరిణామాలతో ఏజెన్సీ గ్రామాల్లో భయానక వాతావరణం నెలకొంది.

# వేసవిలో పండిన మామిడికే కాదు..

### పచ్చి మామిడికి కూడా మస్తు డిమాండ్

**వేసవి వస్తే మామిడి పండ్ల హంగామా మొదలవుతుంది. మార్కెట్లలో ఎటు చూసినా మామిడి పండ్లు కనిపిస్తాయి. ఈ కాలంలో పండిన మామిడికి ప్రాధాన్యం ఉన్నప్పటికీ.. పచ్చి మామిడికాయకు కూడా తక్కువ కాదని చెప్పవచ్చు. ఉప్పు, కారం కలిపి తినే పద్ధతిలో చాలా మందికి ఇది చాలా ఇష్టమైన పదార్థంగా మారింది. పచ్చి మామిడికాయ రుచితో పాటు ఎన్నో ఆరోగ్య లాభాలను అందిస్తుంది.**

పచ్చి మామిడిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది శరీరానికి వ్యాధుల నుండి రక్షణ ఇచ్చే శక్తిని పెంపొందించేందుకు సహాయపడుతుంది. వాతావరణ మార్పులతో



వచ్చే జలుబు, దగ్గు, వైరల్ అంటువ్యాధుల వంటి సమ స్యలను అడ్డుకునే శక్తిని ఇస్తుంది. వేసవి వేడి తీవ్రంగా ఉండే సమయాల్లో శరీరం వేడి పెరిగే అవకాశం ఉంటుంది. అప్పుడు పచ్చి మామిడిని తినడం వల్ల శరీరం చల్లబడుతుంది. ఇందులో ఉండే సహజ ఎలక్ట్రోలైట్లు నీటి స్థాయిని సమతుల్యంలో ఉంచుతాయి. అధికంగా వాపు, తలనొప్పి లాంటి వేడి కారణంగా వచ్చే సమస్యలను కూడా తగ్గించడంలో సహాయం చేస్తుంది. పచ్చి మామిడిలో ఫైబర్, పెక్టిన్ లాంటి పదార్థాలు అధికంగా ఉంటాయి. ఇవి జీర్ణక్రియ మెరుగవ్వడానికి సహాయపడతాయి. ఆమ్లత్వం, అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యల నుంచి ఉపశమనం పొందాలంటే మామిడికాయను ఉప్పు, కారం కలిపి తినడం మంచిది. ఇది పేగుల పనితీరును మెరుగుపరిచే దృష్టితో జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తుంది. పచ్చి మామిడిలో కాల్షియం మంచి స్థాయిలో ఉంటుంది. ఇది ఎముకలు బలపడేందుకు అవసరమైన మూలకం. వయస్సు పెరిగే కొద్దీ ఎముకలు బలహీనంగా మారే అవకాశం ఉంటుంది. అలాంటి పరిస్థితులను నివారించడానికి పచ్చి మామిడిని ఉపయోగించడం సహాయకరంగా ఉంటుంది. ఇందులో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. హృదయానికి సక్రమంగా పనిచేయడానికి పొటాషియం అవసరం. ఇది శరీరంలోని ద్రవాల సమతుల్యతను కాపాడుతూ గుండెపై సానుకూల ప్రభావం చూపుతుంది. పచ్చి మామిడిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. అధిక కొవ్వు ఉండకపోవడం వల్ల బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. జీర్ణక్రియను బలోపేతం చేయడం ద్వారా శరీరంలోని చెడు కొవ్వును కరిగించే ప్రక్రియ వేగవంతమవుతుంది. పచ్చి మామిడిని తరచుగా తీసుకోవడం వల్ల కొందరికి ఆమ్లత్వం పెరిగే అవకాశాలు ఉంటాయి. కావున దీనిని పరిమితంగా తీసుకోవడం ఉత్తమం. రోజూ కొద్దిగా తీసుకుంటే శరీరానికి లాభాలే తప్ప నష్టం ఉండదు. (NOTE: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

# భగ్గుమంటున్న ఎండలు..!!


**ఇటు ఎండలు.. అటు వర్షాలు...తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి..ఓ వైపు తీవ్రమైన ఎండలు ఠారెత్తిస్తున్నాయి..**

**రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో జనం అల్లాడుతున్నారు...ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి..**

**తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి.. ఓ వైపు తీవ్రమైన ఎండలు ఠారెత్తిస్తున్నాయి.. రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో జనం అల్లాడుతున్నారు. అలాగే.. ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి.. ఈ క్రమంలో అమరావతి వాతావరణ కేంద్రం కీలక ప్రకటన విడుదలచేసింది.**

తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణ పరిస్థితులు నెలకొన్నా యి.. ఓ వైపు తీవ్రమైన ఎండలు ఠారెత్తిస్తున్నాయి.. రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో జనం అల్లాడుతున్నారు. అలాగే.. ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తు న్నాయి.. ఈ క్రమంలో అమరావతి వాతావరణ కేంద్రం కీలక ప్రకటన విడుదలచేసింది. రాబోవు మూడు రోజులు వర్షాలతో పాటు.. ఉష్ణోగ్రతలు పెరుగుతాయని వాతావరణ శాఖ పేర్కొంది. వివరాల ప్రకారం.. ఉత్తర ఛత్తీస్‌గఢ్ & పొరుగు ప్రాంతం నుండి గల్ఫ్ ఆఫ్ మన్నార్ వరకు ఉత్తర–దక్షిణ ద్రోణి ఇప్పుడు మధ్య ఛత్తీస్‌గఢ్ నుండి విదర్భ, తెలంగాణ, అంతర్గత కర్ణాటక, తమిళనాడు మీదుగా గల్ఫ్ ఆఫ్ మన్నార్ వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ఉంది. ఆంధ్ర ప్రదేశ్ మరియు యానంలో దిగువ ట్రోపో ఆవరణములో దక్షిణ – నైరుతి గాలులు వీస్తున్నాయి. ఏపీలో మరో మూడు రోజుల పాటు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచించింది. ఏపీలో ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలు దాటాయి.. సాధారణం కంటే 2 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని.. ఏపీలో 11జిల్లాలకు వాతావరణ శాఖ హై అలర్ట్ ఇచ్చింది.

**వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు**




**వాతావరణ సూచనలు : ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ & యానాం :–** గురువారం, శుక్రవారం, శనివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 30–40 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది.

**దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ :–** గురువారం, శుక్రవారం వాతావరణం పొడిగా ఉండే అవకాశముంది . శనివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 30–40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

**రాయలసీమ:–** గురువారం, శుక్రవారం వాతావరణం పొడిగా ఉండే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 30–40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. శనివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 30–40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

**గమనిక :–** కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం, రాయలసీమలో రాగల 3 రోజుల్లో వేడి, తేమ, అసౌకర్యమైన వాతావరణ ముతో, గరిష్ట ఉష్ణోగ్రతలలో క్రమంగా 2–3 డిగ్రీలు సెంటీగ్రేడ్ పెరిగే అవకాశం ఉంది. ఆ తరువాత గణనీయమైన మార్పు లేక స్వల్ప తగ్గుదల ఉండే అవకాశముంది

## జమ్ముకశ్మీర్‌లో ఉగ్రదాడిని
# తీవ్రంగా ఖండిస్తున్నాం

**కావలి ఏప్రిల్ 23 సూర్య న్యూస్** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని కావలి మాజీ శాసనసభ్యులు ప్రతాప్ కుమార్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ



ఘటనను హేయమైన చర్యగా అభివర్ణించరు మాజీ ఎమ్మెల్యే, ఇటువంటి కిరాతక చర్యలు భారత ప్రజల సమైక్యతను, ధైర్యాన్ని ఎన్నటికీ దెబ్బతీయలేవు అని స్పష్టం చేశారు. ఈ దాడికి బాధ్యత వహిస్తున్న ఉగ్రవాద సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఈ సందర్భంగా దేశ ప్రజల ఐక్యతకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కావలి నియోజకవర్గం తోడ్పాటు నిలుస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన నెల్లూరు జిల్లా,కావలి పట్టణానికి చెందిన సోమిశెట్టి మధుసూదన్ కి ప్రగాఢ సంతాపం తెలిపారు. కావలికి చెందిన ఒక యువకుడ్ని కోల్పోవడం చాలా బాధగా ఉందని.. మృతుడు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ,ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులకు తన సానుభూతిని వ్యక్తం చేశారు.రేపు గురువారం కావలి పట్టణంలో జరిగే అంతిమయాత్రలో తాను కూడా పాల్గొంటానని,కావలి ప్రజలు కూడా పాల్గొని ఆ కుటుంబానికి మనో ధైర్యం కల్పించాలని భగవంతుని ప్రార్థిస్తున్నాం.

# శిరివరం విద్యార్థినికి సన్మానం

**హిందూపురంఏప్రిల్ 24సూర్య న్యూస్** నియోజకవర్గం పరిధిలోని లేపాక్షి మండలంలో పదవ తరగతి ఫలితాలలో శిరివరం గ్రామానికి చెందిన రైతు బిడ్డ సి రక్షిత అనే విద్యార్థిని



591 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచారు శిరివరం గ్రామానికి చెందిన ఆనంద్ అనితలు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు అయితే వీరికి ఇద్దరు కుమార్తెలు అందులో పెద్ద కుమార్తె రక్షిత కష్టపడి చదివి మండల స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించి మండల వ్యాప్తంగా మొదటి స్థానాన్ని సాధించినందున రక్షతకు పి డి ఎస్ యూ విద్యార్థి సంఘం నాయకులు మరియు సువర్ణ భారతి కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో అభినందించి సన్మానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు విద్యార్థి సంఘం నాయకులు బాబావలి, సువర్ణ, బారతి, కళాశాల సెక్రటరీ అనిల్ కుమార్ సిబ్బంది రాము, చిన్మయా కోచింగ్ సెంటర్ నిర్వహికులు వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## టెర్రరిస్టుల దాడిని తీవ్రంగా ఖండించిన దుగ్గిరెడ్డి

**సీతారామపురం ఏప్రిల్ 24 సూర్య న్యూస్** జమ్మూ కాశ్మీర్ ఉగ్రదాడిలో ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నం, నెల్లూరు జిల్లాలలోని కావలి ప్రాంతానికి చెందిన ఇద్దరి వాసులు మరణం



పై సీతారామపురం మాజీ జెడ్పిటిసి, ఉదయగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దుగ్గి రెడ్డి గురువారెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన గురువారం ఓ ప్రకటనలో టెర్రరిస్టుల దాడిని తీవ్రంగా ఖండించారు. బాధిత కుటుంబాలకు మాజీ జడ్పీటీసీ దుగ్గిరెడ్డి గురవారెడ్డి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి, మృతులకు సంతాపాన్ని ప్రకటించారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వాలు అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రకటనలో పేర్కొన్నారు. పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్యగా మాజీ జెడ్పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి అభివర్ణించారు.

## జల జీవన్ మిషన్‌కు
# భూమి పరిశీలన

విజయపురి సౌత్‌లో అధికారులు విస్తృతంగా సమీక్ష





**మాచర్ల ఏప్రిల్ 24 సూర్య న్యూస్ :** మండలంలోని విజయపురి సౌత్ గ్రామంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జల జీవన్ మిషన్ పథకం కింద 20 ఎకరాల భూమిని కేటాయించేందుకు గురువారం ఉదయం అధికారులు విస్తృతంగా స్థల పరిశీలన చేపట్టారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి, తహశీల్దారు, SUB DFO, ఫారెస్ట్ మరియు RWS శాఖల అధికారులు పాల్గొన్నారు. వారు భౌగోళిక మ్యాప్‌ను పరిశీలిస్తూ స్థల అర్హతలను పరిశీలించారు.

**ప్రజల ఆశలు పెరిగిన వేళ:–** ఇదివరకు నీటి కొరత తీవ్రంగా ఉండేది. ఇప్పుడు ప్రభుత్వం ఈ ప్రాజెక్టును తీసుకురావడం వల్ల మాకు పెద్ద ఊరట లభిస్తుందనే నమ్మకముంది," అని ఒక గ్రామస్థుడు తెలిపారు.

**అధికారుల ప్రకటన:–** స్థలం అనుకూలంగా ఉందా అన్నది తేల్చేందుకు అన్ని అంశాలను పరిశీలించాం. నివేదిక త్వరలో సమర్పించబోతున్నాం అని రెవెన్యూ అధికారుల స్పందన.

## బోటు క్లబ్ పార్క్ వద్ద ట్రాఫిక్ బారికేట్స్ ఏర్పాటు చేయాలి

**కాకినాడ బ్యూరో ఏప్రిల్ 24సూర్య న్యూస్** బోటు క్లబ్ ఉద్యానవనం ప్రధాన గేటు ఎదురుగా జాతీయ రహదారిపై తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నందున ట్రాఫిక్ బారికేట్స్ ఏర్పాటు



చేయాలని వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్ వినతి పత్రాన్ని అందజేశారు. స్థానిక రాజ్యసభ సభ్యులు సానా సతీష్ కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్ లో అడబాల వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అడబాల మాట్లాడుతూ పార్క్ ఎదురుగా గల ప్రధాన గేటు నుండి ఉదయం, సాయంత్రం వేళ పెద్ద ఎత్తున వాకర్స్, పార్కు సందర్శకులు ఉద్యానవనం లోకి వస్తుంటారని అన్నారు. ఉద్యానవనంలోకి రాకపోకడలు జరిగే సమయంలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. జాతీయ రహదారులపై స్పీడ్ బ్రేకర్లు వేసే అవకాశ%శీ% లేనందున ట్రాఫిక్ భారికేట్స్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని అడబాల వినతి పత్రంలో కోరారు.

## విష జ్వరాలతో ప్రజలు అల్లాడుతున్నా...
# కూటమి ప్రభుత్వానికి కనబడదా-ఎమ్మెల్యే బి.విరుపాక్షి

**ఆలూరు/ఆస్పరి ఏప్రిల్ 24 సూర్య న్యూస్:** మండలంలోని కల్లపరి గ్రామంలో జనాలు విషజ్వరాలతో అల్లాడుతున్నా కూటమి ప్రభుత్వానికి కనబడదా అంటూ ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్లో ఏర్పడి సంవత్సరమవుతున్న గ్రామాల్లో నెలకొన్న పరిస్థితులపై అధికారులు, వైద్యాధికారులు కన్నెత్తి కూడా చూడడం లేదని అధికారులపై, కూటమి ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు.వైయస్సార్సీపి ప్రభుత్వంలో ప్రతి గ్రామాలలో వైయస్సార్ విలేజ్ క్లీనింగ్ ఏర్పాటు చేసి వైద్యాధికారులను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.కానీ ఈ కూటమి ప్రభుత్వము వచ్చాక ఆరోగ్యశ్రీ పథకం ఎత్తివేసిందని తెలిపారు.ఆస్పరి మండలంలో త్రాగునీరు సమస్య అధికంగా ఉందని పలుమార్లు అధికారులకు, నాయకులకు విన్నవించినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. గ్రామంలో నెలకొన్న అప రిశుభ్రత, కలుషితనీటి వల్లే విష జ్వరాలతో గ్రామస్తు లంతా బాధపడుతున్నారని, గ్రామంలో వ్యాధుల నివార ణకు ప్రత్యేకంగా వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని వైద్యాధికారును ఆయన కోరారు. అలాగే ఇప్పటికైనా కూటమి



ప్రభుత్వం నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల్లో పర్యటించి స్థానిక సమస్యలను వెంటనే తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

**ఉగ్ర దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి:–** కాశ్మీర్ లోనే పహల్గాం నందు పర్యాటకులపై ఉగ్ర దాడి జరగటం భారతదేశ భద్రతపై మచ్చ లాంటిదని,ఇలాంటి దాడులకు పాల్పడిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి అన్నారు. ఈ దాడిలో సుమారు 28 మంది టూరిస్టులు చనిపోయారని వారి ఆత్మకు శాంతి కలగాలని, మృతుల కుటుంబీకుల్లో ఆ భగవంతుడు మనోధైర్యాన్ని నిప్పుతూ వారికి అండగా నిలవాలని భగవంతుని ప్రార్థించారు.

# సుభాన్ కు డాక్టరేట్ ప్రధానం

**మహానంది ఏప్రిల్ 24 సూర్య న్యూస్** మండలపరిధిలో ని అబ్బిపురం గ్రామం నకు చెందిన కంచి సుభాన్ కు శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది.



ఈయన గణిత శాస్త్రం నందు గల ఫ్లూయిడ్ డైనమిక్స్ లో "వివిధ ప్రవాహ గతిశీలతలతో మాగ్నెటోహైడ్రో డైనమిక్ నాన్–న్యూటోనియన్ ద్రవ ప్రవాహం యొక్క ఉష్ణ మరియు ద్రవ్యరాశి బదిలీ లక్షణాలు"అనే అంశంపై అనంతపురం ఆర్ట్స్ కళాశాల నందు గణిత విభాగంలో పని చేస్తున్న అధ్యాపకులు డాక్టర్. గద్దల ప్రభాకర్ రావు మరియు శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ లో గణిత విభాగ అధిపతి ప్రొఫెసర్ జి. శోభలత పర్యవేక్షణలో పరిశోధన చేసినారు. ఈయన రాసిన పరిశోధన పత్రాలు జాతీయ,అంతర్జాతీయ స్థాయి లో ప్రచురితం అయ్యాయి . ఇతను బేతంచర్ల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు గణిత విభాగం లో సీనియర్ అధ్యాపకుడు గా పనిచేయుచున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ జి. శైలేంద్ర కుమార్ మరియు సహ అధ్యాపకులు మరియు జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాలు, తమడపల్లి వైస్ సర్పంచ్ ప్రతాపరెడ్డి, మహానంది దేవస్థానం మాజీ పాలకమండలి సభ్యులు బండి హేమలత, స్నేహితులు కంచి సుభాన్ అభినందనలు తెలియజేశారు.

## సురక్షిత తాగునీరు అందించడమే
# ప్రధాన లక్ష్యం

**ఎండిపోతున్న పంటలకు నీరు అందించి కాపాడుతాం**

**ఆగిపోయిన రోడ్ల పనులు పూర్తి చేస్తాం:తెదేపా ఇంఛార్జి రవీంద్రనాథ్ రెడ్డి**

**వేంపల్లె ఏప్రిల్ 24సూర్య న్యూస్:** ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించడమే ప్రధాన లక్ష్యమని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ మారెడ్డి రవీంద్రనాథ్



రెడ్డి(బిటెక్ రవి) అన్నారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్ ప్లాంట్ ని ఆయన ప్రారంభించారు. అనంతరం నీటి ఎద్దడి కారణంగా ఎండిపోతున్న తమలపాకు తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేంపల్లె పాపాఘ్ని నదికి త్వరలోనే కృష్ణా జలాలు తీసుకు వస్తామని, నియోజక వర్గంలోని దాదాపు చెరువులకీ నీటితో నింపామని, మిగిలి ఉన్న చెరువులను నింపకుండా యుద్ధ ప్రాతిపదికన నందిపల్లి చెరువుకీ నీటితో నింపేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. దీంతో నందిపల్లి చెరువు నుంచి పాపాఘ్ని నదికి నీటిని పారుదల చేస్తామన్నారు. పాపాఘ్ని నదికి నీరు వస్తే త్రాగు, సాగునీటికి ఇబ్బంది ఉండదన్నారు. ఎండిపోతున్న పంటలకు నీరు అందించి కాపాడుతామని, అలాగే జరిగిన తమలపాకు తోటల నష్టాన్ని కలెక్టర్ కీ నివేదిక ఇచ్చి పరిహారం అందేలా ప్రయత్నం చేస్తామన్నారు. అంతేకాకుండా వేంపల్లె ప్రధాన రోడ్లు పూర్తి చేస్తామని, ఈ విషయాన్ని సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి కంట్రాక్టర్ కు బిల్లులు చెల్లించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, కన్వీనర్ రామమునిరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరభద్ర, సీనియర్ నేతలు మహమ్మద్ షబ్బీర్, బాలస్వామిరెడ్డి, జగన్నాథరెడ్డి, రామగంగిరెడ్డి, శేషారెడ్డి, పివి రమణ, ఎద్దుల కొండ్రాయుడు, తెలంగాణ వలి, నాయకులు బాలకృష్ణారెడ్డి, వేమాకుమార్, మహమ్మద్, దక్కారమేష్, జబిబుల్లా, మడకశ్రీను, ఎడాల రామచంద్ర, భాస్కర్, మాబుషరీఫ్ షరీఫ్, డా.కరిముల్లా, ఫయాజ్, పీరా, తక్కెల షరీఫ్, రాజానాయక్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు పి.సుష్మా, జనసేన నేత డా.దాసరి రవిశంకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### కాట్రావులపల్లి ఫిషర్ మాన్ సొసైటీ చైర్మన్ గా కాకరపల్లి కామేశ్వరరావుకి
## శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట ఏప్రిల్ 24 సూర్య న్యూస్:** కాట్రావులపల్లి ఫిషర్ మాన్ సొసైటీ ఎన్నికలు బుధవారం అర్ధరాత్రి వరకు జరిగాయి. ఈ ఎన్నికల్లో చైర్మన్ గా కాకరపల్లి కామేశ్వరరావు



విజయం సాధించిన అనంతరం గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో జగ్గంపేట శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. కామేశ్వరరావు అభినందించిన ఎమ్మెల్యే నెహ్రూ, జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కామేశ్వరరావు ప్యానెల్ లోని 9 మంది డైరెక్టర్లు విజయం సాధించారు. వైస్ చైర్మన్ గా పల్లపాటి కామరాజు, సెక్రెటరీగా కానేటి కృష్ణ లను ఎన్నుకున్నారు. విజయం సాధించిన డైరెక్టర్ల పేర్లు కాకరపల్లి కామేశ్వరరావు, కాటే గంగారావు, కానేటి కృష్ణ, చీకట్ల వీరభద్రరావు, పల్లపాటి కామరాజు, పులప కూర చందర్రావు, మాదబోయిన మురళీకృష్ణ, రొయ్య రాంబాబు, వల్లూరి సూరిబాబు విజయం సాధించారు. వీరందరినీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. చైర్మన్ గా విజయం సాధించిన కాకరపల్లి కామేశ్వరరావు ను పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలోని నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు.

## జమ్మూ కాశ్మీర్ ఉగ్ర దాడిని
# ఖండించిన ముస్లింలు

**భారతీయూల పై దాడి అమానుషం**

**ఇస్లాంలో హింసకు తావు లేదుఇస్లాం అంటే నే శాంతి ఉగ్రవాదుల పై చర్యకు డిమాండ్**

**చింతలపూడి ఏప్రిల్ 24 సూర్య న్యూస్ :** జమ్మూ కాశ్మీర్ లో పహల్గాంలో జరిగిన ఉగ్ర దాడిని చింతలపూడి పట్టణ జామియా మసీదు కమిటీ ,పట్టణ జమాతే ఇస్లామీ హింద్



తరుపున గురువారం జామియా మసీదు ఆవరణలో విడుదల చేసిన ప్రకటనలో ఖండించారు.దాడుల్లో మృతి చెందిన వారి ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా మసీదు కమిటీ అధ్యక్షుడు సయ్యద్ రహీమ్ ( బాబు) మాట్లాడుతూ భారత దేశం అంటేనే భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటు తుంది అని,భారత రాజ్యాంగం సూచించిన విధంగా కుల మతాలకు అతీతంగా దేశంలో అందరూ సోదరుల కలసి మెలసి ఉంటున్నారని అన్నారు.దేశం అభివృద్ధి,మత సామరస్యం ఓర్వలేక ఉగ్ర వాద ముష్కరులు భారతీయుల పై పాశవికంగా కాల్పులు జరపడం పిరికి పంద చర్య అని అన్నారు. దీనిని పట్టణ ముస్లింలు అందరు తరుపున ముక్త కంఠంతో ఖండిస్తున్నాం అని,దాడికి పాల్పడిన వారిపై భారత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జ మాత్ ఇస్లామీ హింద్ పెద్దలు ఎండీ అక్బర్ అలి మాట్లాడుతూ ఇస్లాం అంటేనే శాంతి అని,ఇస్లాంలో హింసకు తావు లేదు అని,హింస కు పాల్పడే వారు నిజమైన ముస్లిం కాజాలరు అని మహమ్మద్ ప్రవక్త ఆనాడే తెలిపారని అన్నారు.ఏ మత గ్రంథం కూడా ఎదుట వారి ప్రాణాన్ని తీయమని చెప్పదు అని,ఎవరెన్ని కుట్రలు,దాడులు చేసినా భారత దేశంలో మత సామరస్యాన్నీ విడదీయ లేరు అని అన్నారు.ఈ సమావేశంలో మసీదు కమిటీ కార్యదర్శి ఎండీ జిలాని,కమిటీ ముఖ్య కార్యవర్గ సభ్యులు ఎండీ ఇస్మాయిల్,సయ్యద్ రజాక్,ఎస్ కె.సుభాని, ఇమ్రాన్, పాషి, అబిద్, అజాద్,రసూల్, వహాబ్,ముజీబ్,జానీ,సల్మాన్ ,మసీదు ఇమామ్.,మౌజన్ లు పాల్గొన్నారు.

# మేడే దినోత్సవాన్ని వాడ వాడలా ఘనంగా నిర్వహించాలి

**చింతలపూడి ఏప్రిల్ 24 సూర్య న్యూస్** మేడే దినోత్సవాన్ని వాడవాడలా ఘనంగా నిర్వహించాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు పిలుపునిచ్చారు. ఈరోజు స్థానిక చింతలపూడి సిపిఐ కార్యాలయం నందు పట్టణ ముఠా కార్మికుల సంఘ అధ్యక్షులు మొగిల్ల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కంకిపాటి బుచ్చిబాబు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్న రోజు మేడే అని, మేడే సందర్భంగా చింతలపూడి మండలం లో ఉన్న ముఠా వర్కర్స్,అంగన్వాడీ వర్కర్స్ మధ్యాహ్నం భోజనం పథకం, స్కూలు ఆయాలు, భవన నిర్మాణ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మికుల హక్కుల కోసం పోరాడే ఏఐటియుసి పతాకాలను




ఎగరవేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. దేశంలో 2014లో అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ కూటమి స్వాతంత్రానికి పూర్వం నుంచి సాధించుకున్నటువంటి కార్మిక హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మిక హక్కులను కాలరాస్తుందని నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా పోరాడాల్సినటువంటి అవసరం కార్మిక వర్గంపై ఉందని అన్నారు. ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తొర్లపాటి బాబు ఏఐటియుసి నాయకులు ఎం. వెంకటేశ్వరావు, కె.అప్పారావు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య



### ముని్సపల్ అధికారులు తీరుపై...

## ముని్సపల్ రీజనల్ డైరెక్టర్ నాగ నరసింహారావు ఆగ్రహం

**కాకినాడ /పెద్దాపురం బ్యూరో ఏప్రిల్ 24సూర్య న్యూస్ :** పెద్దాపురం ముని్సపల్ కార్యాలయాన్ని బుధవారం సాయంత్రం ముని్సపల్ ఆర్డి నాగ నరసింహారావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయా విభాగాల ముఖ్య అధికారులతో సమీక్ష అనంతరం పెద్దాపురం పట్టణంలో పలు వార్డుల్లో సుడిగాలి పర్యటన చేపట్టారు. ముని్సపల్ కార్యాలయం అతి సమీపంలో ఉన్న వీరబ్రహ్మేంద్రస్వామి వెనక రోడ్డులో రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ చెత్త హస్తవ్యస్తంగా పడి ఉండడాన్ని రీజనల్ డైరెక్టర్ నాగ నరసింహారావు గమనించి కమిష నర్, శానిటరీ ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సానిటరీ ఇన్స్పెక్టర్ ని ఈ రూట్ తెలుసా మీకు అని ఆర్డి ప్రశ్నించగా నేనెప్పుడూ రాలేదు సార్ అని బదులిచ్చారు. కనీసం నడిచి వెళ్లే దారిలో కూడా పర్యటించకపోవడం ఏంటని ఆయన సానిటరీ ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికులు పలు ఫిర్యాదులు చేసిన సానిటరీ వాళ్లు చెత్త ఎత్తడం లేదని, వీధిలైట్ల లేవని స్థానికులు శానిటేషన్ నిర్వహణపై ఆర్డీకి ఫిర్యాదు చేశారు. ఏ టైంలో మేజర్ డ్రైన్స్లో కనీసం పూడికలు తీయకపోవడంపై ఆర్డి కమిషనర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే శానిటేషన్ మెరుగుపరచడంతో పాటు వీధిలైట్లు అణుకువ లేని ప్రాంతాల్లో చిమ్మ చీకటిగా ఉన్న ఏరియాలో సోలార్ విద్యుత్తులైట్లను అమర్చాలని ముని్సపల్ రీజనల్ డైరెక్టర్ నాగ నరసింహారావు అధికారులను ఆదేశించారు.



### సకాలంలో రెండు రోజులకు ఒకసారి

## తాగునీరు వదిలాలి

**కౌతాళం ఏప్రిల్ 24 సూర్య న్యూస్:** మండల కేంద్రంలో రాజా నగర్ దగ్గర %ా ా% ట్యాంక్ ఉన్నది. ఆ ట్యాంక్ నుంచి కౌతాళం కు నీళ్లు సప్లై చేస్తున్నారు. ఎప్పుడో 40 ,50 సంవత్సరాల క్రితం నీటి సరఫరా కోసం కౌతాళంలో పైపు లైను ఏర్పాటు చేసినారు. జనాభా పెరుగుదల మరియు ఏరియా కాలనీలు పెరగడం వల్ల తాగునీటి సరఫరా ఇబ్బందిగా మారిపోయింది. కావున అప్పట్లో ఒక ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించడం జరిగింది. ఆ ఒక్క ఓవర్ హెడ్ ట్యాంక్ నీళ్లు సరిపోవడం లేదు. కావున కొత్తగా 3 ఓవర్ హెడ్ ట్యాంకులను నిర్మించాలని కోరడమైనది.అదే టైంలో అదనంగా రెండు ఓవర్ హెడ్డ్ ట్యాంకులు ఏర్పాటు చేసి ఉంటే బాగుండేదని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కే మల్లయ్య అన్నారు. అదేవిధంగా ఎస్ ఎస్ ట్యాంక్ నుంచి కౌతాళం, బాపురం ,ఉరుకుంద, ఎరిగేరి గ్రామాలకు ఎస్ఎస్ ట్యాంక్ నుంచి నీళ్లు సరఫరా చేస్తున్నారు . కానీ కౌతాళంకు, బాపూరంకు రెండు గ్రామాలకు కలిపి ఒకే మోటరు ఉన్నది మరియు కరెంటు సమస్య ,మోటర్లు కాలిపోతే నీటి సమస్య చాలా తీవ్రంగా ఏర్పడుతుంది. నాలుగు రోజులు క్రితం మోటర్ కాలిపోవడం వల్ల 15 రోజులైనా వార్డులలో నీళ్లు రావడం లేదు .నీటి సమస్యతో గ్రామ ప్రజలు ఇతర పనులకు కూడా త్రాగునీటి కోసం ఎదురుచూసే పరిస్థితి ఏర్పడింది అని ఆయన అన్నారు. అందువల్ల ఈ యొక్క నీటి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఎంపీడీవో మరియు ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ సార్ కు మెమొరండం ఇవ్వడం అయినది.ఎంపీడీవో మరియు ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ వెంటనే స్పందించి కౌతాళంలో నీటి సమస్య రాకుండా చూస్తామని హామీ ఇవ్వడం అయినది. ఈ కార్యక్రమంలో సి పి ఎం పార్టీ కె మల్లయ్య సర్పంచ్ పాల్ దినాకర్ జనసేన పార్టీ రామాంజనేయులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## న్యాయవాదుల నిరసన

**జగ్గయ్యపేట ఏప్రిల్24 సూర్య న్యూస్ :** జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గామ్ వద్ద ఉగ్రవాదుల క్రూర అమానుష దాడిని ఖండిస్తూ జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ




సుందరరావు ఆధ్వర్యంలో గురువారం న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలియజేసారు.ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదుల్ని ఉక్కుపాదంతో అణిచివేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నెపాగ సుందరరావు, దాసరి నాగేశ్వరరావు, పసుపులేటి సత్య శ్రీనివాసరావు, శ్యామల నరసింహ రెడ్డి, గోనెల వెంకటేశ్వర్లు, వంగల నరసింహ రావు, రావూరి ప్రసాద్, ఆంజనేయులు, ప్రతాప రెడ్డి, చిన్న గాంధీ,ఓర్సుగురువులు,రాజు.అంకమ రాజు, దాసరి కృష్ణ, ఉమామహేశ్వరరావు, మహంతి తదితరులు పాల్గొన్నారు.

### ఉగ్రవాదులదాడిని నిరసిస్తూ...

## కొవ్వొత్తులతో ప్రదర్శన

**జగ్గయ్యపేట ఏప్రిల్24 సూర్య న్యూస్ :** జమ్ము కాశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లా, పెహల్గాం నగరంలోని బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 30 మందిని హతమార్చడాన్ని హిందూ సమాజం మరియు భారతీయ పౌరులు తీవ్రంగా ఖండిస్తున్నారు. దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఈ నిరసనలలో భాగంగా జగ్గయ్యపేట పట్టణంలో బుధవారం రాత్రి ఎన్టీఆర్ సర్కిల్ లో కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ తాతయ్య, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం, శ్రీరామ్ చినబాబు హిందూ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు పిన్నం వెంగళరావు,జగ్గయ్యపేట నగర అధ్యక్షులు సంక భాస్కర్ , కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి షేక్ సయ్యద్ అన్వర్, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కీసర రాంబాబు,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నేపాగ ప్రఫుల్ల శ్రీకాంత్ ,కౌన్సిలర్లు,పలు హిందూ సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# టి.టి.డి కల్యాణ మండపాన్ని తెరిపించండి

### బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్

**వేంపల్లి ఏప్రిల్ 24సూర్య న్యూస్:** ఐదు మండలాలకు కూడలిగా ఉన్న వేంపల్లి పట్టణంలో ఉన్న టి.టి.డి కల్యాణ మండపాన్ని తెరిపించాలని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మార్కుఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషన్ రెడ్డి తో కలసి తిరుపతిలో టీటీడీ, పాలక మండలి సభ్యులు భానుప్రకాష్ రెడ్డిని కలసి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ 1998,లో వేంపల్లిలో పేద ప్రజల వివాహాది శుభాకార్యాలు నిర్వహించుకునేందుకు వీలుగా టీటీడీ వారి నిధులతో కల్యాణమండపాన్ని నిర్మించారాని చెప్పారు. ఐతే గత వైకాపా ప్రభుత్వం 2020నుండి పునర్నిర్మాణం పేరుతో పనులు ప్రారంభించి ఇంతవరకు 90శాతం పనులు పూర్తి చేసారని తెలిపారు. మిగిలిన 10శాతం పనులకు నిధులు కేటాయించి కల్యాణమండపాన్ని ప్రారంభించేలా చూడాలని



కోరినట్లు తెలిపారు. అంతే కాకుండా గండి క్షేత్రానికి, సంబందించి టీటీడీ వారి అదీనం లో ఉన్న ఒక కేజీ 171,గ్రాముల, బంగారం మరియు 65కేజీల వెండి ని ఇప్పించాలని కోరినట్లు తెలిపారు.అలాగే గండి క్షేత్రం ల్ స్వామి వారి ప్రసాదం తయారు చేయుటకు లడ్డు పోటుకు కావాల్సిన నిధులు మంజూరు చేయించాలిసింది గా కోరగా త్వరలో జరిగే పాలక మండలి సమావేశంలో చర్చించి కల్యాణమండపం ప్రారంభం తో పాటు గండికి రావాల్సినవన్నీ వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేవైఎం జిల్లా, ఉపాధ్యక్షులు మునగల చంద్ర, దశరథ, రవి, తదితరులు పాల్గొన్నారు.

### జమ్మూకాశ్మీర్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన

## కావలికి చెందిన మధుసూదన్

### పార్థివ దేహాన్ని మోసి , నివాళులు అర్పించిన కావలి మాజీ ఎమ్మెల్యే

**కావలి ఏప్రిల్ 24 సూర్య న్యూస్** జమ్మూకాశ్మీర్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన కావలికి చెందిన మధుసూదన్ పార్థివ దేహాన్ని మోసి ,నివాళులు అర్పించిన కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి సోమిశెట్టి మధుసూదన్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియ చేశారని తెలిపారు. అదే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆ కుటుంబాన్ని ఆర్థికంగా మరియు ఉద్యోగ పరంగా ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని వారు కోరారు. గతంలో ఉగ్రవాదుల దాడిలో అశువులు బాసిన వారికి తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ ఏ విధంగా అయితే వారికి ఉద్యోగం మరియు నాలుగు కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందించారో అదే విధంగా ఈ ప్రభుత్వం కూడా సోమిశెట్టి మధుసూదన్ కుటుంబాన్ని ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని మరియు రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఉగ్ర వాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన 27 మంది కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇచ్చి ఉగ్ర వాదుల దాడి లో చనిపోయిన వారి ఆత్మలకు శాంతి చేకుర్చాలని కోరారు.





### అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన

## మాజీ చైర్మన్ యాగంటి

**మాచర్ల ఏప్రిల్ 24 సూర్య న్యూస్ :** శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి మహోత్సవాలో భాగంగా గురువారం స్వామివారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 16వ రోజు పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో యేళ్ల నుండి శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించటం జరుగుతుందన్నారు. ఉత్సవాల్లో భాగంగానే స్వామివారికి కళ్యాణం జరిగిన 16వ రోజు పండుగకు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం ఆనవాయితీగా వస్తుందన్నారు. పల్నాడు ప్రాంతంలోని మాచర్లలో వెలసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఉత్సవాలలో భాగంగా కన్నుల పండువగా నిర్వహించే కళ్యాణం, రథోత్సవానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి భారీగా భక్తులు తరలి వస్తారన్నారు. వేడుకల్లో భాగంగా అన్నదానాన్ని నిర్వహించడం జరిగిందని, అన్ని దానాలలో కల్లా అన్నదానం గొప్పదని, అన్నదాన కార్యక్రమానికి ప్రముఖ వ్యాపారవేత్త గుంటుపల్లి వెంకట గాంధీ సహకరించినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కంభంపాటి చంటి, మున్నా రాంబాబు,గాజుల వెంకట అనంత గణేష్, కొమెర అనంత రాములు, బాబి, సూరే యలమంద, వజ్రం నాయక్, లక్ష్మణ్, లాలు తదితరులు పాల్గొన్నారు.



### మిర్యాలగూడ దివంగత ముని్సపల్ వైస్ చైర్మన్

## కుర్రా విష్ణు 54వ జయంతి

### మిర్యాలగూడ ప్రాంతీయ ఆసుపత్రి రోగులకు,గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిణీ

### మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు


**మిర్యాలగూడ టౌన్ 24 సూర్య న్యూస్** మిర్యాలగూడ దివంగత ముని్సపల్ వైస్ చైర్మన్ కుర్రా విష్ణు కోటేశ్వర రావు 54 వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మిర్యాల గూడ పట్టణములో గల ప్రాంతీయ ఆసుపత్రి నందు రోగులకు, గర్భిణీ స్త్రీలకు, వృద్దులకు, రోగుల తరపు అటెండెంట్స్ కు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్ లు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు,బి ఆర్ ఎస్ పట్టణ నాయకులతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల నాయకులు విష్ణు,ఇటు పార్టీ కోసం,పట్టణ ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుబడ్డారు.ఆదేవిధముగా పార్టీ అభ్యున్నతి కొరుకు సభ్యత్వాల నమోదులు, గత ముని్సపల్ ఎన్నికలలో ముఖ్యపాత్ర పోషించి ఆత్యదిక వార్డులు బి ఆర్ ఎస్ పార్టీ కైవసం చేసుకొనే దిశగా కృషి చేశారు.అటువంటి వ్యక్తి పిన్న వయస్సులో మనందరిని విడిచి వెళ్ళి పోవటం చాలా బాధకరమైన విషయం,పార్టీకి కూడా తీరని లొటని తెలిపారు.ఈ కార్యక్రమములో ఎండి.మాక్దూమ్ పాషా,ఎండి. ఇలియాస్ ఖాన్,అయిల వెంకన్న,ఎండి.మాజీద్,పద్మశెట్టి కోటేశ్వర రావు,పునాటి లక్ష్మీనారాయణ, రమావత్ బీమ్ల నాయక్, సాధినేని శ్రీనివాస రావు,మొండికత్తి లింగయ్య, వింజం శ్రీధర్, పందిరి వేణు, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, తీరాందాసు విష్ణు,ఖాజా,దుర్గా చారి,ప్రకాష్ నగర్ శ్రీను, వాజీద్, అసీమ్,మండలోజు సైదా చారి,సుంకోజు మురళి చారి,రమావత్ చంటి, సంకబుద్దిసత్యం, క్రాంతి, సుధాకర్, నూనెరవికుమార్, ఫయాజ్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## అనాధ శవానికీ ఖననం

**వేంపల్లె ఏప్రిల్ 24సూర్య న్యూస్:** బంధువులు ఎవరూ రాకపోవడంతో పోలీసుల సహకారంతో ఓ అనాథ శవానికీ వేంపల్లెకు చెందిన యువకులు ఖననం నిర్వహించారు. వివరాల్లోకి వెళితే బుధవారం సాయంత్రం స్థానిక జీవాల మార్కెట్ లో ఓ గుర్తు తెలియని అనాథ వృద్ధుడు మృతి చెందారు. దీంతో ఆ యువకులు ముందుకొచ్చి పోలీసుల సహకారంతో స్థానిక బైపాస్ రోడ్డులోని బిస్మిల్లా మసీదు ఖబరస్తాన్ లో ఖననం చేశారు. మృతి చెందిన వ్యక్తి బాబా వలి(65) గా గుర్తించారు. బంధువులకు సమాచారం అందించిన వారు ముందుకు రాలేదని, దీంతో ఆ యువకులు దగ్గరుండి ఖననం చేసినట్లు తెలిపారు. షేక్ రాహుల్, మదార్ షావలి, అఫ్జల్, వసీం, అర్షద్ తదితర యువకులు పాల్గొన్నారు.




# విద్యార్థినికి ఎమ్మెల్యే ప్రశాంతమ్మ అభినందనలు

### ఉన్నత చదువులు చదివిస్తామని వెల్లడి...100 శాతం ఉత్తీర్ణత సాధించడం సంతోషంగా ఉంది

**నెల్లూరు ఏప్రిల్ 24 సూర్య న్యూస్** విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్రమాణాలతో నడుస్తున్న కనుపర్తిపాడులోని విపిఆర్ విద్య పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో 587 మార్కులు సాధించిన విద్యార్థిని గాయత్రిని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. గురువారం నెల్లూరులోని విపిఆర్ నివాసానికి వచ్చిన విద్యార్థిని.ఈ సందర్భంగా ప్రశాంతమ్మను కలిశారు. అత్యుత్తమ ఫలితాలు సాధించినందుకు విద్యార్థినిని ఎమ్మెల్యే అభినందించారు. విద్యార్థిని ఉన్నత చదువులకు అయ్యే ఖర్చును తాము భరిస్తామని, ఇంజినీరింగ్ చదవాలన్న విద్యార్థిని కోరికను నిజం చేస్తామన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ..ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆలోచనలకు నిదర్శనమైన విపిఆర్ విద్య పాఠశాలలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సంవత్సరం 29 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తే.. 100 శాతం ఉత్తీర్ణత సాధించామన్నారు. దీనికి పాఠశాల సిబ్బంది ఎంతో కష్టపడ్డారని కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వి.టి శ్రీనివాస్, విద్యార్థిని తల్లి ఝాన్సి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఝాన్సీ మాట్లాడుతూ.. వేమిరెడ్డి దంపతుల సహకారంతో తన కూతురు మంచి ఫలితాలు సాధించిందని, వారికి తాము జీవితాంతం రుణపడి ఉంటామన్నారు.





EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## ఆలూరులో వర్షం రాకతో...
# నష్టపోయిన రైతన్నలు

**ఆలూరు (రూరల్) ఏప్రిల్ 24 సూర్య న్యూస్:** మండల కేంద్రంలో గురువారం సాయంత్రం ఆకస్మికంగా ఈదురుగాలితో కూడిన వర్షం కురువటతో రైతన్నలు



ఆరుగాలం పండించిన పంటను నష్టపోయారు. ప్రస్తుతం రైతులు పండించిన పంట కోత దశలో ఉండగా అక్కడక్కడ కోతలు ప్రారంభించి రైతన్నలు వరి మిరప సజ్జ మొక్కజొన్న వంటి ప్రధాన పంటలను పొలాల్లోనే ఎండబెట్టారు. అయితే ఉన్నట్లుండి వర్షం కురవడంతో ఆయా పంటలు తీవ్రంగా నష్టపోయాయి. అంతేకాకుండా ఇంకా పొలాల్లోనే కోత కోయకుండా ఉన్న వరి,మిరప, పంటకు తీవ్రని నష్టం వాటిల్లనున్నట్లు రైతులు వాపోతున్నారు. మధ్యాహ్నం పూట ఎండ వేడిమి కి తట్టుకోలేని వారు ఆకస్మికంగా కురిసిన వర్షంతో కాస్త ఊరటనిచ్చిన, మరోవైపు మాత్రం రైతన్నలు తీవ్రని నిరాశ చెందుతూ ఆవేదన వ్యక్త పరుస్తున్నారు.

**హొళగుంద:-** మండల కేంద్రంలోని హొలగుందలో సైతం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో భారీ ఉరుముల శబ్దాలతో ఉన్నటువంటి వర్షం రావడంతో వేడి తీవ్రతకు తట్టుకోలేని కొంతమంది మాత్రం కురిసిన వర్షం కాస్త ఊరటనిచ్చిందని ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే మరోవైపు ప్రస్తుతం మండల కేంద్రంలో ఎక్కడ చూసినా వరి పంట కోతలు జరుగుతున్నాయని, కోసిన వరి ధాన్యాన్ని రైతన్నలు తమ పొలాల్లోనే ఆరవేసి ఉన్నారని, మరి కొంతమంది రైతుల వరి పంట మాత్రం ఇంకా కోయకుండా ఉండిపోవటంతో వరి ధాన్యం అంతా నేలరాలి పోయిందని స్థానిక రైతన్నలు గగ్గోలు పెట్టారు. అంతేకాకుండా ఆకస్మికంగా వచ్చిన వర్షం ఓవైపు ఎండ తీవ్రతకు తట్టుకోలేని వారికి ఊరటనిచ్చినా, మరోవైపు రైతన్నలకు చూడని నష్టాన్ని మిగిల్చిందని పలువురు ఆందోళన చెందుతున్నారు. కోత సమయంలో ఈ విధంగా వర్షం రావటం ఇది రెండోసారని, ప్రస్తుతం రాలిన పంట రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# బూడిద కాలుష్యంపై నిరసన

**ఎన్టీఆర్ బ్యూరో ఏప్రిల్24 సూర్య న్యూస్** పశ్చిమ ఇబ్రహీంపట్నం పెట్రోల్ బంక్ వద్ద గురువారం ఉదయం రోడ్డుపై నిలిపిన బూడిద లారీలను స్థానికులు అడ్డుకున్నారు.



ఇబ్రహీంపట్నం విటీపిఎస్ బూడిద కాలుష్యంతో తాళ లేక ప్రజలు రోడ్డు ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో అధికార పార్టీ నాయకుడు రావి ఫణి ప్రజల పక్షాన నిలబడి సంఘీభావం తెలిపారు. దీంతోఒక్కసారిగా జాతీయ రహదారి పై భారీ ట్రాఫిక్ నిలిచిపోయింది. అనేక సార్లు ఈ ప్రాంత వాసులు అధికారులకు విన్నవించుకున్న ఫలితం మాత్రం శూన్యం. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని ప్రజలు విటీపిఎస్ అధికారులను మరియు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం



**సోమందేపల్లి ఏప్రిల్ 24 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గంగాదేవి నరసింహ మూర్తి, ఆధ్వర్యంలో గురువారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన గ్రామం శుభ్రంగా ఉంచుకునే బాధ్యత మనందరిని పేర్కొన్నారు. సామాజిక బాధ్యతను ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మహిళలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షుడు పై దాడి చేసిన వారిని
# కఠినంగా శిక్షించాలి

**బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి**

**బూర్గంపాడు ఏప్రిల్ 24 సూర్య న్యూస్:** మండల పరిధిలోని జింకల గూడెం గ్రామంలో అక్రమంగా గోవులను తరలించే లారీని అడ్డుకోబోయిన బిజెపి మండల అధ్యక్షుడు సాయి




శ్రీనివాస్ మరియు మరో కార్యకర్తపై జింకల గూడెం గ్రామానికి చెందిన కొంతమంది మైనార్టీలు మూకుమ్మడిగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచి చంపుటకు ప్రయత్నించారని బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలో ఉన్న బిజెపి కార్యాలయంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ బూర్గంపాడు మండలంలో విచ్చలవిడిగా గోవుల వ్యాపారం నిర్వహిస్తుంటే ప్రశ్నించిన మండల అధ్యక్షుడు పై విచక్షణారహితంగా కొట్టి గాయపరచడం సమంజసం కాదని అన్నారు. న్యాయపరంగా అన్ని హక్కులు ఉంటే దొంగ చాటుగా గోవులను ఎందుకు తీసుకెళ్తున్నారో ప్రజలకు చెప్పాలని తెలిపారు. మండలంలో కొంతమంది వ్యక్తులు మాఫియాగా ఏర్పడి గోవులను సరఫరా చేస్తున్నారని ఇటువంటి వాటిని ప్రతి ఒక్కరు ఖండించాలని కోరారు .తమ పార్టీ మండల అధ్యక్షుడు పై మరియు మరో వ్యక్తిపై దాడి చేసిన సదరు వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకొని అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .లేని యెడల తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని ఈ సంఘటనను ఎంతవరకైనా తీసుకెళ్లడానికి తమ పార్టీ సిద్ధంగా ఉందని తెలిపారు అధికారులు పక్షపాత వైఖరితో పనిచేయాలని , ఆ కుటుంబాలకు న్యాయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. సాయి శ్రీనివాస్ కుటుంబానికి మరియు కార్యకర్త కుటుంబానికి తమ పార్టీ తరఫున అండదండలు అందిస్తామని న్యాయం జరిగే వరకూ పోరాడుతామని అన్నారు. వెంటనే దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని లేనియెడల చర్యలకు సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు ఈ సమావేశంలో బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర నాయకులు ఏనుగుల వెంకటరెడ్డి, జిల్లా నాయకులు ప్రసాద్ రావు, బిజ్జం శ్రీనివాస్ రెడ్డి, బాలు నాయక్, బాలాజీ, సురేష్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## మల్లాం గ్రామం పర్యాటించిన
# దళిత హక్కుల పోరాట సమితి బృందం

**బహిష్కరణ పాల్పడినవారిని కఠినంగా శిక్షించాలి సమితి అధ్యక్షులు జెవి డిమాండ్**

**కాకినాడ బ్యూరో /పిఠాపురం ఏప్రిల్ 24 సూర్య న్యూస్** గత కొన్ని రోజుల క్రితం మల్లాం గ్రామంలో అగ్రవర్ణాల వక్తులు దళితులనుసాంఘిక బహిష్కరణ చేయడాన్ని ఖండిస్తూ దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జేవి ప్రభాకర్ గురువారం ఉదయం మల్లాం గ్రామం పర్యటించి షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో మృతిచెందిన పల్లపు సురేష్ బాబు కుటుంబాన్ని పరామర్శించి సురేష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అన్ని విధాల సహాయం అందే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకొనివెళతామని హామీ ఇచ్చారు. సాంఘీక బహిష్కరణ జరిగిన తీరును గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ పర్యాటన ముగించుకుని పిఠాపురం సూర్యరాయ్య గ్రంథాలయంలో సాకా రామకృష్ణ అధ్యక్షతన బహిష్కరణ రాజ్యాంగ విరుద్ధం అనే అంశం మీదఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో





ముఖ్యఅతిథిగా పాల్గొని వ్యక్తులతో చర్చించి ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. నాగరికత విద్య విధానాలతో అభివృద్ధి చెందుతున్న సప్త సమాజంలో సాంఘిక బహిష్కరణ నాగరికత రాజ్యాంగంలో లేనిఅంశం అని ఈ బహిష్కరణ దళిత హక్కుల పోరాట సమితి తరుపునతీవ్రంగా ఖండిస్తున్నామని బహిష్కరణకు పాల్పడిన ద్రోహులను కఠినంగా శిక్షించకుండా శాంతి కమిటీ వేయడం జిల్లా కలెక్టర్ ని ఆర్డీవో ని తప్పుపట్టారు షార్ట్ సర్క్యూట్ ప్రమాదానికి గురై మృతిచెందిన సురేష్ కుటుంబం లో తన భార్యకి ఉద్యోగం కల్పించాలని పిల్లలకు చదువులకయ్యే ఖర్చులు ప్రభుత్వమే భరించాలని సరైన గృహంలేక ఫ్లెక్సీల నీడలో తలదాచుకుంటున్న కుటుంబానికి గృహ నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కే బోడకొండ, విశాఖ జిల్లా సమితి అధ్యక్షులు టైగర్ ఎస్. రాజు, కార్యదర్శి రాంబాబు, లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొడుగు సత్యనారాయణ 16వ వార్డు కౌన్సిలర్ పెదపాటి రాజేష్ కుమార్ ఆంధ్రామాల మహానాడు జిల్లా నాయకులు కండవల్లి సుబ్బారావు, ఆర్టిఐ నాయకులు బల్ల. సురేష్, దడాల. చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదులు నడిరోడ్లు ఉరితీయాలి

**జనసేన పార్టీ నాయకులు మారచు గురుబాబు**

**నంద్యాల ఏప్రిల్ 23 సూర్య న్యూస్ :** ఉగ్రవాద దాడిలో మృతులకు జనసేన ఆధ్వర్యంలో 3 రోజులపాటు సంతాప దినాల ప్రకటించాలని జనసేన పార్టీ కార్యాలయం నుండి





సమాచారం అందడం తో అందులో భాగం గానే నంద్యాల నియోజ కవర్గం పట్టణంలో గాంధీచౌక్ లో జనసేన పార్టీ నాయకుల ఆధ్వ ర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ చేశారు అనం తరం జనసేన పార్టీ నాయకులు మారచు గురుబాబు మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్ లోని బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ దుశ్చర్యను ఖండించి, మృతులకు సంతాపం తెలియచేశారు. ఎందుకంటే ఇలాంటి వారిని ఉరి తీయాలి ఎందుకంటే ఏకంగా ఎన్కౌంటర్ చేయడం చాలా బాధాకరమైన విషయం అని తెలియజేశారు.

# దేశాభివృద్ధికి పల్లెసిమలే పట్టుకొమ్మలు

**ఎంపీడీవో గిడ్డయ్య**

**గ్రామాలలో మౌలికాభివృద్ధిని సాధిద్దాం- డిప్యూటీ ఎంపీడీవో సోమశేఖర్ రెడ్డి**

**గ్రామీణ అభివృద్ధే తెలుగుదేశం పార్టీ దేయం...మండల క్లస్టర్ ఇన్చార్జి కొట్టే శివకుమార్**

**చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 24 సూర్య న్యూస్ :** దేశాభివృద్ధికి పల్లె సీమలే పట్టుకొమ్మలని చిన్నగొట్టిగల్లు ఎంపీడీవో గిడ్డయ్య అన్నారు. గురువారం ఎంపీడీవో గిడ్డయ్య ఆధ్వర్యంలో



జాతీయ పంచాయతీరాజ్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలు మౌలికంగా అభివృద్ధిని సాధించడానికి ప్రతి ఒక్కరు కృషి చేద్దామని పేర్కొన్నారు. క్లస్టర్ ఇన్చార్జ్ కొట్టే శివ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధే తెలుగుదేశం పార్టీ దేయం కూటమి ప్రభుత్వంలో మారుమూల గ్రామాలు కూడా సిమెంట్ రోడ్లు, తాగునీటి వసతులు, విద్యుదీకరణ వంటి అభివృద్ధి పనులతో గ్రామీణ ప్రాంతాలు మౌలిక అభివృద్ధిని సాధిస్తున్నట్లుగా తెలిపారు. సింగల్ విండో మాజీ చైర్మన్ ముత్తం ప్రభాకర్ మాట్లాడుతూ అధికారుల సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి అహర్నిశలుగా కృషి చేద్దామని ఆయన కూటమి శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు,సచివాలయం సిబ్బంది, కూటమి శ్రేణులు తదితరులుపాల్గొన్నారు.


# ఇసుక ర్యాంపుల్లో 'వీరప్పన్లు..!

- క్వారీల్లో వాటా కోసం చక్రం తిప్పుతున్న ఖల్ నాయక్
- ప్రతి ర్యాంపులో పర్సంటేజీల కోసం పాకులాటా..!
- కాంట్రాక్టర్లు కమిషన్లు ఇస్తేనే ఫైల్స్ ముందుకు సాగుతున్న వైనం
- విధులకు హాజరుకాకుండానే నివాసంలోనే క్వారీ దస్త్రాలు పరిశీలన
- ఇసుక, మట్టి, భూదందాల్లో మరో అధికారి హస్తం.!
- ఏజెన్సీలో మాఫియాకు ఆయనే అండా.. దండా.!
- ఏసీబీ అధికారులకు బెదరని వైనం
- యథేచ్ఛగా అధికార దోపిడి..అందరిదీ మనీ పాలిట్రిక్సే.!
- ఏసిబి దృష్టి సారిస్తే భారీ తిమింగలాలు దొరికే అవకాశం


**మణుగూరు ఏప్రిల్ 24 సూర్య న్యూస్:** పినపాక నియోజకవర్గంలో సహజ సంపదను దోచుకునేందుకు కొందరు అధికారులు, మరికొందరు ప్రజాప్రతినిధులు, సంపాదనలోనూ చేతులు కలుపుతామంటూ కొందరు ముందు వరుసలో నిలిచారు. గిరిజన సొసైటీల పేరిట ఏర్పడిన ర్యాంపుల్లో అనుమతులు మంజూరు కావాలంటే మా అండా.. మీకు ఉండాలంటూ హుకుం జారీ చేసి, మాట వినని కాంట్రాక్టర్లపై ఒత్తిడి పెంచి వారితో రాయబారాలు సాగించి ఇసుక క్వారీల దోపిడీతో పాటు కమిషన్ల వాటాలలో భాగస్వాములై చీకటి దందాకు తెరచాటు పెద్దన్నలుగా అధికారులు నిలుస్తూ కోట్లు గడిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**క్వారీల్లో వాటా కోసం చక్రం తిప్పుతున్న ఖల్ నాయక్**

పినపాక నియోజకవర్గంలో 15 ర్యాంపులు మంజూరు కాగా ఆయా క్వారీల్లో జిల్లాకు చెందిన ఓ అధికారి ఖల్ నాయక్







బినామీ కాంట్రాక్టర్లతో చేతులు కలిపి ఇసుక దోపిడిలో కొత్త పుంతలు తొక్కిస్తున్నారు. నాడు వీరప్పన్ల దారిని ఎంచుకొని ఇసుక అక్రమ రవాణా ద్వారా సహజ సంపదను ప్రభుత్వ ఆదాయాన్ని కొల్లగొడుతున్నారు. అధికారక పదవిలో ఉన్న కొందరు అధికారులు తరతరాలు తిని కూర్చున్న తరగని సంపద కోసం అడ్డదారి మార్గాన్ని ఎంచుకుంటున్నారు. ఇసుక మాఫియాతో జత కలిసి అన్ని అంతా.. మేము చూసుకుంటామంటూ తమ అధికార బలాన్ని ప్రయోగిస్తున్నారు. దీంతో పలు రాంపుల్లో బినామీ కాంట్రాక్టర్ల దందాకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. అర్ధరాత్రి అపరాత్రి అనే తేడా లేకుండా గోదావరి గర్భాన్ని చీల్చుకుంటూ భారీ యంత్రాలతో ఇసుకను తోడేస్తూ లారీల ద్వారా టన్నుల కొద్దీ ఇసుకను డిమాండ్ ఉన్న ప్రాంతాలకు తరలించి భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. మరికొందరు బినామీ కాంట్రాక్టర్లు వీరి అండతో మరింతగా రెచ్చిపోతున్నారు. వీరి ఇసుక దాహానికి గోదావరి నది ఘోసిస్తుంది.

**అక్రమ సంపాదన కోసం ర్యాంపుల్లో వాటా.!**

ఎటువంటి పెట్టుబడి లేకుండా గోదావరి నది నుండి లభించే సహజ సంపదపై బడా కాంట్రాక్టర్లు, రాజకీయ పార్టీ నేతలు, ప్రజా ప్రతినిధులు కన్ను వేసి పలు ర్యాంపులను హస్తగతం చేసుకోగా వారిని దగ్గర నుండి గమనించిన స్థానిక అధికారి, జిల్లా అధికారి బోళా శంకర్లు రాజకీయాల్లోనే కాదు అక్రమ వాటా కావాలని పాకులాడుతున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. ఇసుక క్వారీలో ఆయన అండా.. దండా.. ఉండడంతో అక్రమాలపై, అన్యాయలపై ఎవరైనా ఫిర్యాదు చేయాలని ఫోన్ చేసిన సమాధానం చెప్పకుండా.. కార్యాలయానికి వెళ్లిన ఎవరిని లెక్క చేయడం లేదని, కనీసం ర్యాంపుల వైపు కన్నెత్తి చూడడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అవినీతి మరకలు కార్యాలయ సిబ్బందికి అంటిస్తున్నాడని కింద స్థాయి అధికారులు సైతం ఆయన ప్రశ్నించే పరిస్థితి లేకుండా పోయిందని వాపోతున్నారు. గిరిజన సొసైటీ ర్యాంపుల్లో జరిగే లోపాలను, ఇసుక అక్రమ రవాణాను పర్యవేక్షించాల్సిన ఆ అధికారి ఇంటికే పరిమితమై, కొందరి దళారుల ద్వారా దస్త్రాలను తెప్పించుకొని తన నివాసంలోనే పరిశీలించి ముడుపులు దండుకుంటున్నారనే విమర్శలు బాహాటంగా గుంపుమంటున్నాయి. మరోవైపు ప్రభుత్వం నుండి నెలవారి జీతం, ఇతర ఎలవెన్సులు పొందుతున్న ఆ అధికారి మామూళ్ల మత్తులో జోగుతుండడంతో ఇసుక మాఫియా మూడు ఇసుక బకెట్లు ఆరు లారీలు అన్న చందంగా విరాజిల్లుతున్నారని ప్రజా, గిరిజన సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు.

**ఇసుక, గ్రావెల్, భూదందాలో ఆయనదే పై చేయి.!**

మణుగూరు మండలంలో ఓవైపు ఇసుక మాఫియా రెచ్చిపోతుండగా మరోవైపు అదే స్థాయిలో అక్రమ గ్రావెల్, భూ దందాలతో చెలరేగిపోతున్నారు. ఈ మాఫియాకు ఆ అధికారి పూర్తి సహకారం, ప్రోద్భలం అందిస్తూ.. పెద్దన్న పాత్ర పోషిస్తూ అందినకాడికి దండుకుంటూ.. అక్రమ సంపాదనతో క్రమంగా కోట్లకు పడగలెత్తుతున్నారు. కొందరు అధికారులు ఇసుక దందాను నమ్ముకోగా.. ఈ అధికారి మాత్రం మైనింగ్ దందాను నమ్ముకున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. బినామీ కాంట్రాక్టర్లతో చేతులు కలిపి రామనుంజవరం, సాంబాయిగూడెం గ్రామాల్లో ఉన్న కొండలను, గుట్టలను కరగదీసి సమీపంలోని బూడిద చెరువుకు గ్రావెల్ తరలించి లక్షలాది రూపాయలను అక్రమంగా గడించారనే అపవాదులు మూటగట్టుకున్నారు. ఆ అధికారి భూ.. దాహానికి ఎకరాల కొద్ది కొండలు, గుట్టలు, భూములు కనుమరుగవుతున్నాయి. ఆ అధికారి పైకి మాత్రం సౌమ్యుడిగా కనిపిస్తూ ప్రభుత్వ భూములను కాపాడుతున్నానని, రైతులకు న్యాయం చేస్తున్నానని చిలక పలుకులు పలుకుతూ. నిషా రాత్రిలో మాత్రం నాణానికి రెండు వైపులా కోణం ఉన్న చందంగా అక్రమ సంపాదన కోసం అక్రమార్కులతో చేతులు కలుపుతారని ఆయన కార్యాలయ సిబ్బంది బహటంగా చర్చించుకోవడం చర్చనీయాంశంగా మారింది. భూ సెటిల్మెంట్లు చేయడంలో సమర్థత గల అధికారిగా సిద్ధహస్తుడిగా ఆయన దిట్ట. వివాదాస్పద భూముల వ్యవహారాలైతే ఆయనకు పండగే. భూ దందాలో చక్రం తిప్పుతూ.. మీరు కూడా సంపాదించుకోండి అంటూ అక్రమార్కులకు సహకరిస్తూ రాత్రికి రాత్రే పట్టాలు మార్చిన ఘటనలు కూడా ఉన్నాయి. మరోవైపు సీతారామ ప్రాజెక్టు చెక్కుల పంపిణీలో కూడా అమ్యమ్యాయాలు పుచ్చుకున్నట్లు సదరు బాధిత రైతులు కన్నీటి పర్వతమయారు. ఇప్పటికే అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై వరుసగా ఏసీబీ దాడులు చేసి కొరడా ఝుళిపిస్తున్నా.. నియోజకవర్గంలో మాత్రం కొందరు అధికారుల తీరు అక్రమార్చనే ద్యేయమంటూ ముందుకు సాగుతున్నారు. ఇప్పటికైనా ఏసీబీ అధికారులు ఇలాంటి అధికారులపై దృష్టి సారించి అక్రమ సాండ్, గ్రావెల్, భూ దందాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజా, కుల, గిరిజన సంఘాల నేతలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

సూర్య

గురువారం 24 ఏప్రిల్, 2025

### గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో...

## రిజర్వేషన్లు కూడా ఉండేవి కావు:ఏవో శ్రీనివాసులు

**సి.బెళగల్ ఏప్రిల్ 24 సూర్య న్యూస్** మండలంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నేడు పంచాయతీరాజ్ దినోత్సవం కావడంతో మండల పరిషత్






అధికారులు ఏవో శ్రీనివాసులు, ఎంపీపీ బొంతల మునెప్ప సమక్షంలో, పంచాయతీరాజ్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఏవో శ్రీనివాసులు మాట్లాడుతూ73వ రాజ్యాంగ సవరణకు ముందు స్థిరమైన లేదా ప్రామాణిక యంత్రాంగం ఉండేది కాదన్నారు..స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు లేవని, ఉండేవి కాదని, మహిళలకు ప్రాతినిధ్యమే ఉండేది కాదని తెలిపారు. మహిళలను అయితే గుర్తించే వారే కాదన్నారు ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని, సింఘ్వీ, బల్వంత్ రాయ్ మెహతా తదితర కమిటీలు,దేశంలో ఉన్నఅత్యున్నత మేధావులు, సంస్థలు అధ్యయనం చేసిన తర్వాత 73 వ రాజ్యాంగ సవరణ ద్వారా 11 వ షెడ్యూల్లో 243 ఆర్టికల్ ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థను రూపొందిస్తూ చట్టం చేశారన్నారు ఆ చట్టాన్ని రాజ్యసభ, లోక్ సభ తో పాటు అన్ని అసెంబ్లీల్లో కూడా ఆమోదం చేసిన తర్వాత ఏప్రిల్ 24, 1993 సంవత్సరం నుండి అమలు లోకి రావడం జరిగిందన్నారు అందుకే ఈరోజును జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవంగా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. 73 వ సవరణ ద్వారా పంచాయతీ రాజ్ వ్యవస్థ లో పర్యవేక్షణ వ్యవస్థ బలోపేతం అయిందని అన్నారు. పంచాయితీలకు చట్టపరమైన గుర్తింపు ఇవ్వడం, ఆర్థిక స్వయం ప్రతిపత్తి కల్పించడం వంటి సంస్కరణలు వచ్చాయన్నారు. ఫైనాన్స్ కమిషన్ పరిధిలోకి రావడం, స్టేట్ ఎలెక్షన్ కమిషన్ ద్వారా సక్రమంగా ఎన్నికలు జరపడం, లోకల్ బాడీ ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం రిజర్వేషన్, మహిళకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొంతల మునెప్ప, మండల విస్తరణ అధికారి ఈశ్వరయ్య స్వామి, పంచాయతీ రాజ్ ఏఈ ప్రకాష్, ఏపీఎం రమేష్, ఏపీవో రామన్న,పంచాయతీ సెక్రెటరీ సునీల్ రాణి,మాజీ జెడ్పిటిసి చంద్రశేఖర్, వితేంద్ర రెడ్డి, మంజుల, తదితర పంచాయతీరాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

### పదో తరగతి ఫలితాల్లో శ్రీ సహస్ర

## విద్యానికేతన్ ప్రభంజనం

**జగ్గంపేట ఏప్రిల్ 24 సూర్య న్యూస్:** గండేపల్లి మండలం స్కూల్ ప్రారంభించిన మొదటి సంవత్సరాంలోనే పదో వ తరగతి మొదటి బ్యాచ్ లో సహస్ర విద్యానికేతన్ విద్యార్థిని




బి. నవ్యశ్రీ హారిక 590 మార్కులు, బి అర్చన 575 మార్కులు ఎస్ నాగ సాత్విక్ 572 మార్కులు సాధించి 590.మార్కులతో గండేపల్లి మండలంలో ప్రథమ స్థానం మరియు 575 మార్కులతో మండలంలో ద్వితీయ స్థానం సాధించారు. (2024- 2025) లో మా విద్యార్థులు వంద కి 100% శాతం ఉత్తీర్ణత సాధించడం తో పాటుగా ఉత్తమ ఫలితాలు సాధించారు 13 మందికి ఎనిమిది మంది విద్యార్థులు 500 పైగా మార్కులను , నలుగురు విద్యార్థులు 450 కి పైగా మార్కులను ఒక విద్యార్థిని 400 పైగా మార్కులు సాధించి అందరూ ఫస్ట్ క్లాస్ లో పాస్ అవ్వడం జరిగిందాని శ్రీ సహస్ర విద్యానికేతన్ ప్రిన్సిపాల్ తెలిపారు.అలాగే గండేపల్లి మండలంలో ఈ సంవత్సరాం ఇంత ప్రభంజనం రావడం చాలా గర్వకారణమని అని ఈ సంవత్సరం లాగే ప్రతి సంవత్సరం శ్రీ సహస్ర విద్యానికేతన్ మొదటి స్థానంలో ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

## ఘనంగా భూమా శోభ నాగిరెడ్డి వర్ధంతి వేడుకలు

### నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు కార్యకర్తలు



**రుద్రవరం ఏప్రిల్ 24 సూర్య న్యూస్ :** కీర్తిశేషులు శోభ నాగిరెడ్డి 11వ వర్ధంతి వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. గురువారం రుద్రవరంలోని అమ్మవారి శాల నాలుగు రోడ్ల కూడలిలో శోభనాగిరెడ్డి వర్ధంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ ఎల్.వి రంగయ్య, సీనియర్ నాయకులు గురుమూర్తి, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రాజారావు, నాయకులు లక్ష్మీకాంత్ యాదవ్, మధుసూదన్ రెడ్డి, లింగం దిన్నె శివ, రామయ్య, పాములేటి, ఆనంద్, స్వామి దాస్ పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉగ్రదాడి నిరసనగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో మౌన దీక్ష

**నంద్యాల ఏప్రిల్ 24 సూర్య న్యూస్** కాశ్మీర్ లోని పహల్గం లో ఉగ్రదాడి కి నిరసనగా నంద్యాల జనసేన పార్టీ ఆధ్వర్యంలో మౌన దీక్ష చేపట్టారు.నల్ల బ్యాడ్జీలు ధరించి







సంఘీభావం తెలిపారు. టిడిపి జనసేన సమన్వయ కర్త పిడతల సుధాకర్ సమక్షంలో మౌన దీక్ష చేశారు.దీక్షల లో జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఉగ్రవాద దాడిలో చనిపోయిన 26 మంది ఆత్మలకు శాంతి కలగాలని కోరారు.ఈ మౌన దీక్షలో రాష్ట్ర రాంచరణ్ యువత అధ్యక్షులు పబ్బతి రవి, జనసేన నాయకులు, నాగేష్, సుధా మోహన్ రెడ్డి,సాయి,రాజు,షబ్బీర్, జనార్ధన్,వీర మహిళలు సంఘ జయంతి, లక్ష్మి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# మధుసూదన్ పార్థీవదేహానికి కలెక్టర్, ఎస్పీ ,ఎమ్మెల్యే నివాళులు

### కావలి పట్టణం ఆనాలవారి వీధిలోని వారి నివాసంలో ఉంచిన మధుసూదన్ పార్థివ దేహం

### సందర్శించి, నివాళులు అర్పించిన కలెక్టర్ ఆనంద్, కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి...భార్య, పిల్లలకు ఓదార్పు, ఉగ్రదాడిపట్ల విచారం వ్యక్తం

**కావలి ఏప్రిల్ 24 సూర్య న్యూస్**







కావలి పట్టణం ఆనాలవారి వీధిలోని నివాసముంటున్న మధుసూదన్ జమ్మూ కాశ్మీర్లో జరిగిన ఉగ్రవాదుల దాడిలో వీర మరణం చెందిన సంగతి తెలిసిందే. వారి పార్థివదేహాన్ని గురువారం కావలి పట్టణంలోని అన్నలవారికి వీధిలో పార్థివ దేహాన్ని తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మధుసూదన్ భౌతిక కాయానికి నివాళులు అర్పించరు,కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్ అనంతరం కుటుంబ సభ్యులని పరామర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్, జిల్లా ఎస్పీ..కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ కశ్మీర్ ఉగ్రవాద ఘటన పిరికిపంద చర్య అని పేద కుటుంబానికి చెందిన మధుసూదన్ మృతి చెందడం దురదృష్టకరం అని చెప్పారు.మధ్యాహ్నం జరిగే అంతిమ యాత్రలో డెప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు ఆనం, సత్య కుమార్, నాదెండ్ల మనోహర్ హాజరవుతారు అని తెలిపారు.పట్టణంలో ప్రజల నీరాజనాల మధ్య అంతిమయాత్ర నిర్వహిస్తాం.ఒక మంచి వ్యక్తిని కోల్పోయాం అని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాం అని అధికారులు అన్నారు.ఆ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటాము అని హామీ ఇచ్చారు. బిడ్డల కళ్ళముందే ఇలాంటి ఘటన జరిగింది. భారతీయులందరూ దేశానికి మద్దతు పలకాలి అని పిలుపునిచ్చారు.కులమత రాజకీయాలు పక్కన పెట్టి అందరం ఏకమవుదాం అని కోరారు.ప్రధాని నరేంద్ర మోడీకి మేమంతా వెనుక ఉన్నాం.మోడీ ఎలాంటి నిర్ణయం తీసుకున్నా ప్రజలందరూ అండగా నిలబడుతాం అని తెలిపారు.


### బొప్పూడి ప్రసన్నాంజనేయ స్వామిని దర్శించుకున్న

## మాజీమంత్రి ప్రత్తిపాటి

### భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని గ్రామస్తులు, ఆలయనిర్వాహకులకు సూచించిన ప్రత్తిపాటి

### సాంస్కృతిక కార్యక్రమాల్లో అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని పోలీస్ వారిని ఆదేశించిన ప్రత్తిపాటి

**చిలకలూరిపేట ఏప్రిల్ 24సూర్య న్యూస్ :** మండలంలోని బొప్పూడిలో నేడు ప్రారంభమైన శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారి 42వ వార్షికోత్సవం, తిరునాళ్లలో మాజీమంత్రి,




శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. గురువారం ఉదయం స్వామివారిని దర్శించుకున్న ప్రత్తిపాటి, ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొని అర్చకుల ఆశీర్వచనం తీసుకున్నారు. స్వామి వారు చాలా మహి మగల వాడని, ఆంజనేయుని నమ్ముకున్నవారికి ఎలాంటి బాధలు, కష్టాలు ఉండవని ప్రత్తిపాటి తెలిపారు. గ్రామస్తులు, ఆలయ నిర్వాహకులని అడిగి తిరునాళ్ల ఏర్పాట్ల గురించి తెలుసుకున్న ప్రత్తిపాటి, భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్నిజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తిరునాళ్లలో భాగంగా ఏర్పాటయ్యే ప్రభలు, వాటివద్ద జరిగే సాంస్కృతిక కార్యక్రమాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగిన బందోబస్తు ఏర్పాటుచేయాలని ప్రత్తిపాటి స్థానిక పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజా రమేష్, టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, అంబటి సొంబాబు, గుంటూ కోటేశ్వరరావు, కందుల రమణ, గుంటూ సుబ్బారావు, గట్టినేని సాయి, వలేటి హిమామంతరావు, తుపాకుల అప్పారావు, పద్మ, అనితా భాయి తదితరులున్నారు.


### విద్యతో తమ కలలను...

## సాకారం చేసుకోండి

### ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల ను సన్మానించిన విద్యార్థి విభాగం అధ్యక్షులు చెంగల్ రెడ్డి

**చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 24 సూర్య న్యూస్:** విద్యతో తమ కలలను సాకారం చేసుకోవాలని వైయస్సార్సి పి విద్యార్థి విభాగం అధ్యక్షులు చెంగల్ రెడ్డి విద్యార్థులకు సూచించారు.





చంద్రగిరి నియోజకవర్గం యర్రా వారిపాలెం మండలం ఎల్లమంద పంచాయతీలో జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. చంద్రగిరి నియోజకవర్గం వై యస్ఆర్ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెంగల్ రెడ్డి ఉత్తమ మార్కులు సాధించిన వారిని ప్రోత్సహించి, ప్రోత్సాహకాలును అందిస్తూ సన్మానం చేశారు. ఈ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పల్లవుల ప్రణవి 561/600 ప్రథమ స్థానంలో నిలవగా ద్వితీయ స్థానంలో బొగ్గుల లావణ్య 506/600 గుండ్లూరి పూర్ణ చంద్ర 506/600 మార్కులు సాధించారు.వీరిని చంద్రగిరి నియోజకవర్గం వైయస్ఆర్ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెంగల్ రెడ్డి సన్మానించి ప్రభుత్వ పాఠశాలలో చదివి మంచి మార్కులు సాధించడం గొప్పవిషయం అని, ఇలాంటి మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తున్నందుకు ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదములు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఎర్రావారిపాలెం మండలం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రీవెన్స్ సెల్ విభాగం అధ్యక్షులు వీర నాగేంద్ర, నాగులేష్, పరంధమయ్య, చెంద్రశేఖర్ రెడ్డి, మాలేశ్వరనాయుడు, శీనువాసులు, నాగార్జున, వెంకటరమణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

### గ్రామీణాభివృద్ధి, స్థానిక పాలనలో...

# కీలక పాత్ర పోషిస్తున్న పంచాయతీరాజ్ వ్యవస్థ

### పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా ప్రజలకు చేరువగా ప్రభుత్వం:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు ఏప్రిల్ 24సూర్య న్యూస్ :** గ్రామీణాభివృద్ధి, స్థానిక పాలనలో పంచాయతీరాజ్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. గురువారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2025 సంవత్సరంలో ఉన్న పంచాయతీ రాజ్ వ్యవస్థకు, 1947 స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఉన్న పరిస్థితికి చాలా వ్యత్యాసం ఉందన్నారు.. 73 వ సవరణ కు ముందు స్థిరమైన లేదా ప్రామాణిక యంత్రాంగం ఉండేది కాదన్నారు.. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు లేవని, ఉండేవి కాదని, మహిళలకు ప్రాతినిధ్యమే ఉండేది కాదని తెలిపారు. మహిళలు అయితే గుర్తించే వారే కాదన్నారు.ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని, సింఘ్వీ, బల్వంత్ రాయ్ మెహతా తదితర కమిటీలు, దేశంలో ఉన్నఅత్యున్నత మేధావులు, సంస్థలు అధ్యయనం చేసిన తర్వాత 73 వ రాజ్యాంగ సవరణ ద్వారా 11 వ షెడ్యూల్లో 243 ఆర్టికల్ ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థ ను రూపొందిస్తూ చట్టం చేశారన్నారు. ఆ చట్టాన్ని రాజ్యసభ, లోక్ సభ తో పాటు అన్ని అసెంబ్లీల్లో కూడా ఆమోదం చేసిన తర్వాత ఏప్రిల్ 24, 1993 సంవత్సరం నుండి అమలు లోకి రావడం జరిగిందన్నారు.. అందుకే ఈరోజును జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవంగా జరుపుకుంటున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. 73 వ సవరణ ద్వారా పంచాయతీ రాజ్ వ్యవస్థ లో పర్యవేక్షణ వ్యవస్థ బలోపేతం అయిందని కలెక్టర్ తెలిపారు.. పంచాయితీలకు చట్టపరమైన గుర్తింపు ఇవ్వడం, ఆర్థిక స్వయం ప్రతిపత్తి కల్పించడం వంటి సంస్కరణలు వచ్చాయన్నారు.. ఫైనాన్స్ కమిషన్ పరిధిలోకి రావడం, స్టేట్ ఎలెక్షన్ కమిషన్ ద్వారా సక్రమంగా ఎన్నికలు జరపడం, లోకల్ బాడీ ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ లకు 50 శాతం రిజర్వేషన్, మహిళకు 33 శాతం రిజర్వేషన్ లు కల్పించడం జరిగిందన్నారు.. స్థానిక పాలనా వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించడంలో పంచాయతీరాజ్ సంస్థలు










కీలకంగా వ్యవహరిస్తున్నాయని, ఎంపిడిఓ లు, డి ఎల్ డి వో లు తదితర వ్యవస్థల ద్వారా గ్రామీణాభివృద్ధితో పాటు ప్రభుత్వాన్ని ప్రజలకు చేరువగా తీసుకువెళ్లడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు..జిల్లాలో గత ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం సమర్థవంతంగా అమలు చేశామని, వేజ్ కాంపొనెంట్, మెటీరియల్ కాంపొనెంట్ లో వంద శాతం లక్ష్యాలను సాధించామని, అదే విధంగా జిల్లాలో సీసీ రోడ్ల నిర్మాణంలో భాగంగా రూ. 80 కోట్లతో 119 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణాన్ని 3 నెలల్లో పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. ఇది ఒక ప్రత్యేకమైన విజయమని, ఈ ఏడాది కూడా అదే స్ఫూర్తితో పని చేయాలని కలెక్టర్ పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు.నేషనల్ ఈ గవర్నెన్స్ అవార్డ్ ల కోసం దేశమంతటా కలిపి లక్షా 40 వేల దరఖాస్తులు రాగా, ఇందులో 6 గ్రామ పంచాయతీలను ఎంపిక చేశారని, ఆ 6 గ్రామ పంచాయతీలలో మద్దికెర మండలం పెరవలి గ్రామం ఎంపిక నేషనల్ ఈ గవర్నెన్స్ అవార్డ్ కి ఎంపిక కావడం అభినందనీయమన్నారు.అలాగే ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ కింద జిల్లాలో మద్దికెర, హొళగుంద, చిప్పగిరి మండలాలు ఎంపిక అయ్యాయని, ఇందులో మద్దికెర మండలం సౌత్ ఇండియా రీజియన్ లో మొదటి స్థానంలో ఉండగా, కేంద్రప్రభుత్వం రూ.1.50 కోట్లను మంజూరు చేసిందన్నారు..చిప్పగిరి మండలం కూడా 6 వ స్థానంలో ఉందన్నారు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు అవుతున్నాయనడానికి ఇది ఒక ఉదాహరణ అని కలెక్టర్ తెలిపారు.పంచాయతీ రాజ్ వ్యవస్థను మరింత పటిష్టవంతం చేసేలా వ్యవస్థ పట్ల, ప్రభుత్వ పథకాల అమలు గురించి ప్రజల్లో సమగ్రమైన అవగాహన తీసుకురావాలని, అధికారులకు వ్యవస్థ పైన పూర్తి పట్టు ఉండాలని కలెక్టర్ సూచించారు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అర్హులైన వారికి అందేలా మరింతగా కృషి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పంచాయతీ రాజ్ ఎస్ఈ రామచంద్రారెడ్డి, గూడూరు ఎంపిడిఓ శివ నాగ ప్రసాద్ పంచాయతీ రాజ్ వ్యవస్థ గురించి మాట్లాడారు.అనంతరం ఉత్తమ పనితీరు కనపర్చిన పంచాయతీ రాజ్ ఎస్ఈ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ, ఎంపిడిఓలు, ఈఓఆర్డిలు, ఇతర సిబ్బందికి కలెక్టర్ మెమెంటో, ప్రశంసా పత్రాలను అందజేశారు.కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఎస్ఈ రామచంద్రారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ వెంకటసుబ్బారెడ్డి, ఎంపీడీవోలు, ఈఓఆర్డీలు, పంచాయతీరాజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చర్చి కి సౌండ్ సిస్టమ్ పంపిణీ చేసిన

# ఈఎంసీ ఫౌండేషన్

**ఉదయగిరి ఏప్రిల్ 24సూర్య న్యూస్** : మండల పరిధిలోని ఎడ్డమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారు అనంతసాగరం పట్టణంలో గల సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ చర్చి నందు గురువారం అహుజా యాంప్లిపేయర్ , స్ట్రేంజర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈఎంసీ ఫౌండేషన్ కార్యనిర్వాహకులు పి ఎడ్వర్డ్ మాట్లాడుతూ, స్థానిక సంఘ కాపరి ఈ రాజ్ కుమార్, సంఘ సెక్రటరీ పి సంజయ్ మరియు సంఘ కమిటీ వారు సౌండ్ సిస్టమ్ విషయం లో ఈఎంసీ ఫౌండేషన్ కి తెలియజేసిన క్రమంలో 20,000 విలువ చేసే సౌండ్ సిస్టమ్ ఈరోజు ఈ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు మరియు పాస్టర్ ఈ రాజ్ కుమార్ సంఘ సెక్రటరీ పి సంజయ్ మరియు సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.




బీజేపి ప్రభుత్వం మతతత్వ రాజకీయాన్ని

# తెరపైకి తెచ్చింది:ఇనాయతుల్లా

**హిందూపురం ఏప్రిల్ 24 సూర్య న్యూస్** కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాద దాడులను బిజేపీ ప్రభుత్వం మత రాజకీయాలను తెరపైకి తెస్తూ వుందని శ్రీ సత్య సాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యం.యచ్ ఇనాయ తుల్లా గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారతదేశంలో హిందూ ముస్లిమ్ లు సోదర భావంతో కలసి మెలసి వున్నారని బిజేపీ ప్రభుత్వం ఉద్దేశ్య పూర్వకంగానే హిందూ ముస్లిమ్ లని వేరు చేసి రాజకీయ లబ్ధి పొందడానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు. దీనంతకిటి కారణం ఇటీవల పార్లమెంట్ లో తీసుకొచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై మైనారిటీ ప్రజలు వ్యతిరేకతను మభ్యపెట్టడానికే ఈ కుటిల ప్రయత్నమని తెలిపారు. జమ్మూకాశ్మీర్ దాడులలో ముస్లిమ్ సోదరులు దాదాపుగా 15 మంది బలైనారని కాని కొంత మంది ఉద్దేశ్య పూర్వకంగా హిందువులపై దాడి చేశారని తప్పుడు వాదనలు వినిపిస్తున్నారని వీటిని ఖండిస్తున్నామని పేర్కొన్నారు.జమ్ము కశ్మీర్లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి కష్టాల్లో ఆత్మీయంగా ఉండటానికి ప్రతి ఒక్కరికీ మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. దేశం మొత్తం ఒకటిగా ఉండాలని, ఉగ్రవాదం వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.పలు ప్రాంతాల నుండి కాశ్మీర్ సందర్శనకు వచ్చిన వారిలో 27 మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం దారుణమని విచారం వ్యక్తం చేశారు. తీవ్రవాదుల చర్యను తీవ్రంగా ఖండించారు. మరణించిన వారి కుటుంబాలను ఆదుకుని అండగా నిలువాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



మహానందీశ్వర స్వామి సేవలో

# న్యాయమూర్తి పూజలు


**మహానంది ఏప్రిల్ 24 సూర్య న్యూస్** మహానంది స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చిన సీనియర్ ప్రిన్సిపల్ జడ్జి న్యాయమూర్తులు నంద్యాల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి తంగమణి గురువారం మహానందీశ్వర స్వామి కామేశ్వరి దేవి దర్శనం చేసుకున్నారు. ముందుగా ఆలయ సూపర్డెంట్ శశిధర్ రెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ స్వామి అమ్మవార్ల అభిషేకము, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు వారికి స్వామి అమ్మవార ప్రసాదం ఇచ్చి ఆశీర్వచనం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్డెంట్ శశిధర్ రెడ్డి వేద పండితులు పాల్గొన్నారు.



# జమ్ముకశ్మీర్‌లో ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

ఉగ్రదాడి మృతులకు ప్రభుత్వ విప్ కాలవ నివాళి

**రాయదుర్గం ఏప్రిల్ 24 సూర్య న్యూస్** జమ్మూకాశ్మీర్ లోని పెహల్గామ్ లో ఉగ్రదాడిలో మరణించిన 28మంది భారత పౌరులకు టిడిపి ఘన నివాళి సమర్పించింది. ప్రభుత్వ



విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అధ్యక్షతన గురువారం రాయదుర్గం పట్టణంలోని ఒకటవ వార్డులో జరిగిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో ఉగ్రదాడిలో మరణించిన వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ మౌనం పాటించారు. భారత పర్యాటకులపై ఉగ్రవాదుల దుశ్చర్యను కాలవ తీవ్రంగా ఖండించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఇది పిరికిపందేల చర్యగా ఆయన అభివర్ణించారు. ఎన్డీయే పాలనలో కాశ్మీర్లో ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించటం, పెట్టుబడులు పెరిగి రాష్ట్ర అభివృద్ధికి అడుగులు పడుతుండటాన్ని జీర్ణించుకోలేని పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు ఈ విధంగా పర్యటకులపై విక్షణా రహితంగా దాడులు చేయటం సహించరాని నేరమన్నారు. భారత్ ఎప్పుడూ ప్రపంచ శాంతినే కోరుకుంటోందన్నారు. ఉగ్రవాదులు ప్రయోగించిన ప్రతి తూటాకు తగిన సమయంలో భారత్ తప్పక సమాధానం ఇస్తుందని హెచ్చరించారు.

## ఉగ్రవాదులదాడిని నిరసిస్తూ కొవ్వొత్తులతో ప్రదర్శన

**రాయదుర్గం ఏప్రిల్ 24 సూర్య న్యూస్** పట్టణంలో వినాయక సర్కిల్ నందు జమ్ము కాశ్మీర్ లోయలో పెహాలగావ్ ప్రాంతంలో జరిగిన పాకిస్థాన్ ఉగ్రవాదుల దాడిలో అమాయకమైన ప్రజల ప్రాణాల తీసిన సందర్భంగా కొవ్వొత్తుల తో నిరసన తెలియజేసి కాశ్మీర్ లోయలో మరణించిన వారికి శ్రద్ధాంజలి ఘటించిన రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి మరియు బిజెపి నాయకులు.ఈ కార్యక్రమంలో శ్రీమతి జింక వసుంధరమ్మ మరియు అంబాజీ రావు మరియు వారితో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# కల్లంలో ఆరబెట్టిన వరి ధాన్యాన్ని ఆంక్షలు లేకుండా కొనాలి

సిపిఎం మండల కార్యదర్శి సాంబశివరావు

**మణుగూరు ఏప్రిల్ 24 సూర్య న్యూస్:** రైతులు కల్లంలో ఆరబెట్టిన వరి ధాన్యాన్ని ఆంక్షలు పెట్టకుండా వెంటనే కొనుగోలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయం సమీపంలోని కల్లంలో రైతులు అరబెట్టిన వరి ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశం కోసం రైతులు భూమిని నమ్ముకొని ఆరుకాలం కష్టపడి వరి ధాన్యాన్ని పండిస్తే వాటిని దళారులు తక్కువ ధరలకు కొనుగోలు చేస్తూ క్వింటాకు 6 నుండి 8కేజీల వరకు తరుగు పేరుతో కొర్రీలు పెడుతుండడంతో రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రశ్నించిన రైతుల వరి ధాన్యం మాకు అవసరం లేదని మీకు నచ్చిన దగ్గర అమ్ముకోవాలని దళారులు, మిల్లర్లు భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు తెలిసిందన్నారు. ధాన్యం అరబెటేందుకు తెచ్చిన బరకాలకు రేట్ల అద్దెలతో గిట్టుబాటు ధర లేక రోజులు తరబడి కాపా లాలు కాస్తూ బిక్కు బిక్కుమంటూ రైతులు జీవిస్తున్నారన్నారు. వర్షం వస్తే కల్లంలో వరి ధాన్యం ఎక్కడ పాడవుతా యోనని రైతులు ధాన్యాన్ని చూసి లబోదిబో అంటున్నారని వారూన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కొడిశాల రాములు, నైనారపు నాగేశ్వరరావు, రైతులు సనప కొండ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ వెంకట్రావు, పాయం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ముగ్గురికి...

# రూ.30 వేల జరిమానా

**రుద్రవరం ఏప్రిల్ 24 సూర్య న్యూస్:** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ముగ్గురికి రూ 30 వేల రూపాయల జరిమానా విధించినట్లు ఎస్సై వరప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ మద్యం సేవిస్తూ వాహనాలు నడుపుతున్న బండి ఆత్మకూరు గ్రామానికి చెందిన రమేష్, ఆలమూరు గ్రామానికి చెందిన నారాయణ, వెంకట బాబు అనే వారిని ఆళ్లగడ్డలోని కోర్టులో జె ఎం ఎఫ్ సి జడ్జి ఎదుట హాజరు పరచగా ఒక్కొక్కరికి రూ 10 వేల రూపాయలను జరిమనగా విధించారన్నారు. వాహనాలు నడుపుతూ మద్యం సేవిస్తే కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామని ఎస్సై తెలిపారు. కావున మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ఎస్సై తెలిపారు.

# పెద్దమ్మ దేవరకు ముడుపు

**మహానంది ఏప్రిల్ 24 సూర్య న్యూస్** మండల పరిధిలో ని అబ్బీపురం గ్రామంలో శ్రీ పెద్దమ్మ దేవర ప్రారంభోత్సవ ముడుపు కట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి, చేశారు.గురువారం గ్రామంలో గ్రామ పొలిమేర రెడ్డి రెడ్డి వారి బసవేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామోత్సవం గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 29, 30 తేదీల్లో పెద్దమ్మ దేవర ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. దేవరను నిర్వహించడం వల్ల గ్రామం అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు గంగ 15వ నీటి సంఘం అధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఫన్నీ టిట్ బిట్స్ అనే...

# పుస్తకం ఆవిష్కరణ

**హిందూపురం ఏప్రిల్ 24సూర్య న్యూస్** స్థానిక పురం మున్సిపల్ చైర్ పర్సన్ %ణ. జు%. రమేష్ ఫన్నీ టిట్ బిట్స్ అనే పుస్తకం ను గురువారం ఘనంగా ఆవిష్కరణ గావించారు.ఈ



సందర్భంగా పురం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ప్రస్తుతం ఇంగ్లిష్ అంటే చాల కష్టం గా ఉంటుంది. అలాంటి కష్టమైన సబ్జెక్ట్ ను ఇష్టం గా మార్చిబుక్ ను ఆవిష్కరణ చేయడం జరిగింది, మూడో తరగతి నుండి పదవ తరగతి వరకు ఈ పుస్తకం ఉపయోగ పడుతుంది అని అయన తెలియ చేశారు. ఈ అవకాశం ను ప్రతి ఒక్కవిద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పద్మ ప్రియ, లేపాక్షి ఎంఈఓ నాగరాజు, కుల్లాయప్ప, హిందూపురం ఎంఈఓ గంగప్ప, ప్రసన్న లక్ష్మీ మేడం పరిగి ఎంఈఓ లక్ష్మీదేవి,శేషాచలం,రామలక్ష్మమ్మ, మరియు ఇంగ్లీష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రిటైర్డ్ హెడ్మాస్టర్లు టీచర్స్ లెక్చరర్స్ కవులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది.

పహలగామ్ లో ఉగ్రవాదుల

# హత్యాకాండ దుర్మార్గ చర్య..

రాష్ట్రఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు

ఉగ్రవాదుల ఘాతుకాన్ని భారతీయులందరూ తీవ్రంగా ఖండించాలి...కొత్త కొండ బాబు

**జగ్గంపేట ఏప్రిల్ 24సూర్య న్యూస్:** జమ్ము కాశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో అసువులు బాసిన వారికి అశ్రు నివాళులు. అర్పిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరిన రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు)జగ్గంపేట వారి కార్యాలయంలో మాట్లాడుతూ మతం పేరుతో ఉగ్రవాదులు ఈ దాడి చేయడం అమానవీయం, హేయమైన చర్య.. అని అన్నారు ఈ దాడిలో జీవితాలు కోల్పోయిన వారి కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి అని అన్నారు.మతాలకు, ప్రాంతాలకు అతీతంగా దేశ ప్రజలు ఒక్కతాటిపైకి రావాలి. ఉగ్రవాదాన్ని ప్రోత్సాహించే పాకిస్థాన్ లాంటి దేశాలపై కఠినమైన ఆంక్షలు విధించాలి అని కొండబాబు కేంద్ర హెూంశాఖ కోరారు.



## మనస్తాపంతో కానిస్టేబుల్ ఆత్మహత్య

**చౌడేపల్లి ఏప్రిల్ 23 సూర్య న్యూస్:** మనస్తా పంతో మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన చౌడేపల్లె మండలంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది.ఎస్ఐ నాగేశ్వరరావు కథనం మేరకు స్థానిక గోసలకురప్పల్లెకు చెందిన లక్ష్మి పంగనూరు రూరల్ సర్కిల్ స్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేస్తూ ఇటీవలి బదిలీల్లో గుడుపల్లి కు మారింది.నాలుగేళ్ళ క్రితం పలమనేరులోని ఓ ప్రైవేటు బ్యాంకులో అసిస్టెంట్ మేనేజరుగా పనిచేసే హరిప్రసాద్ ఆమెకు వివాహం జరిగింది. గోసలకురప్పల్లెలోనే నివా సముంటున్నారు.వీరికి రెండేళ్ళ బాబున్నాడు.గత వారం కుమారుడికి తిరు పతిలో పుట్టెంట్రుకలు తీసే సమయంలో తన అక్క కూతురితో హరిప్రసాద్ సరిగా మాట్లాడలేదని లక్ష్మి మనస్తాపానికి గురైంది. ఈ క్రమంలో బుధవారం రాత్రి ఇంట్లో అమ్మ నాగమ్మ, భర్త హరిప్రసాద్,అక్క ఉమా హాల్లో కూర్చోని మాట్లాడుకుంటుండగానే లక్ష్మి బెడ్ రూమ్లోకి వెళ్లి తలుపు లు వేసుకుని ఫ్యాన్ కు చీరతో ఊరేసుకుంది.కుటుంబీకులు వెంటనే ఆమెను స్థానిక పీహెచ్ సీకి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.తదుపరి మృతదేహాన్ని పోస్టమార్టం నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చౌడేపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. గ్రామంలో విషాదచాయలు అములుకున్నాయి.



# కగ్గల్లులో పారిశుధ్య లోపం..

కలుషితం అవుతున్న నీరు పొంచి ఉన్న రోగాలు

**హిందూపురం ఏప్రిల్ 24సూర్య న్యూస్** అధికారుల పర్యవేక్షణ లోపం కిందిస్థాయి సిబ్బంది నిర్లక్ష్య కారణంగా హిందూపూర్ రూరల్ పరిధి లోని కగ్గల్లు గ్రామంలో తీవ్ర అపరిశుభ్రత తాండవిస్తోంది. ఈ సందర్భంగా గ్రామంలో కొన్ని వీధుల్లో ఉన్న డ్రైనేజీలు శుభ్రం చేయకపోవడంతో డ్రైనేజీల్ నిండా చెత్తాచెదారం ,మురికి నీటితో నిండుకొని దుర్వాసనతో వెదజల్లుతుంది. దీంతో ఈగలు దోమలు ఇతర క్రిమి కీటకాలు వృద్ధి చెంది రోగాలు సోకే ప్రమాదం ఉందని మహిళలు వాపోతున్నారు. మరికొన్ని ప్రాంతాలలో డ్రైనేజీలు లేని ప్రాంతాలలో నివాస ప్రాంతాల వ్యర్థపు నీరంతా రోడ్లపై పారుతుండడంతో ఆ ప్రాంతమంతా దుర్వాసన తోవెద జల్లుతూ రాకపోకలకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తుంది. గ్రామంలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్ కింది భాగమన పైప్ లైన్ లీకేజీ అవుతూ నీ రంత కలుషితం అవుతుంది. అయితే గ్రామంలో నెలకొన్న అపరిశుభ్రత. పైప్ లైన్ లీకేజ్ గూర్చి పట్టించుకున్న నాథుడే లేరని గ్రామంలో ఆరోపణలు వినపడుతున్నాయి. గ్రామంలో ఏ వీధి చూసిన అపరిశుభ్రత. ఏ డ్రైనే చూసినా మురికి నీటితో దర్శనమిస్తున్నాయి. ఇలా ఉంటే ఇక రావా రోగాలంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. అపరిశుభ్రత కారణంగా ఇప్పటికే కొంతమంది వృద్ధులు చిన్నారులు కాస్త అనారోగ్యానికిగురైన వారు స్థానిక హెల్త్ సెంటర్ కు వెళ్లకుండా హిందూపురంలో ఉన్న ప్రభుత్వ. ప్రైవేట్ ఆస్పత్రికి వెళుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. జ్వరాలు. దగ్గు. జలుబు వ్యాధులకు గురైన వారు స్థానిక ఆసుపత్రికి వెళ్లడం లేదని తెలిసింది, ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్న ఉద్దేశంతో గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసి తగినంత సిబ్బందిని నియమించారు , అయితే గ్రామంలో నెలకొన్న అపరిశుభ్రత గూర్చి ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకున్న పాపాన పోలేదు, ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో నెలకొన్న అపరిశుభ్రతను తొలగించి గ్రామాన్ని పరిశు భ్రత వాతావరణంలోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.





# ప్రభుత్వ ఆసుపత్రిలో పాము కలకలం

భయంతో పరుగులు తీసిన రోగులు...ఆసుపత్రి పరిసరాలు శుభ్రంగా లేకపోవడంతో పాములు ఆసుపత్రిలోకి వస్తున్నాయని ఆసుపత్రి సిబ్బంది

**ఎమ్మిగనూరు టౌన్ ఏప్రిల్ 24 సూర్య న్యూస్** పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో నాగుపాము కలకలం రేపింది. చిన్నపిల్లల వార్డులో ఒక్కసారి 6 అడుగుల ఉన్న నాగుపాము ప్రత్యక్షం కావడంతో అక్కడున్న రోగులందరూ భయాందోళనతో బయటికి పరుగులు తీశారు ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్నారులు చికిత్స పొందుతుంటారు. చిన్న పిల్లలకు సంబంధించి ఎలాంటి అనారోగ్య సమస్య ఉన్నా ఇక్కడ మెరుగైన వైద్యం అందిస్తారు. పలువురు చిన్నారులు వివిధ అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతున్నారు. వారికి చికిత్స అందించే క్రమంలో ఆసుపత్రి సిబ్బంది కూడా బిజీబిజీగా ఉన్నారు. చికిత్స పొందుతున్న చిన్నారుల బంధువులు కూడా అక్కడే ఉన్నారు. అలా అందరూ ఎవరి పనిలో వారు ఉండగా అకస్మాత్తుగా ఒక నాగుపాము ఆసుపత్రిలోకి దూసుకు వచ్చింది.దీంతో పామును చూసిన వైద్యం పొందుతున్న చిన్నారులు, వారి బంధువులు, ఆసుపత్రి సిబ్బంది భయంతో అక్కడ నుండి పరుగులు తీశారు. కొన్ని క్షణాల్లోనే ఆసుపత్రి అంతా గందరగోళంగా మారింది. దీంతో



ఆస్పత్రి సిబ్బంది అక్కడికి చేరుకుని పామును కర్రలతో చంపేశారు. దీంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారు, బంధువులు, సిబ్బంది ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లింది. ఆసుపత్రి పరిసరాలు సరిగా లేకపోవడంతో అప్పుడప్పుడు పాములు



వస్తున్నాయని, దీంతో భయంతో గడపాల్సి వస్తుందని ఆస్పత్రి సిబ్బంది చెబుతున్నారు. ఆస్పత్రి పరిసరాలు శుభ్రం చేసి విష సర్పాలు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## సూర్య వెలుగు కథనానికి...
# విశేష స్పందన

**సర్వే చేసిన అధికారులు - డాక్యుమెంట్ ప్రకారం నిర్మాణం**

**చౌడేపల్లి ఏప్రిల్ 24 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో నిత్యం జనసంచారం జరుగుతున్న, కోట్లాది రూపాయలతో ప్రభుత్వ భవనాలు నిర్మించిన భవనాలుకు


ముడుపులిస్తే ఏమైనా చేస్తాం



కార్యాలయాల ముందర భాగమున ఓ పెద్ద దిష్టిబొమ్మల అక్రమ నిర్మాణం చేపడుతున్న విషయం అందరికీ తెలిసిందే గత రెండు నెలల క్రితం అక్రమ భవనాలు నిర్మించుటకు పునాదులు తీశారు అయితే ఆనాడు రెవిన్యూ అధికారులు మరియు పంచాయతీ అధికారులుఇది ప్రభుత్వ స్థలమని అక్రమ నిర్మాణాలు చేపట్ట కూడదని ఆంక్షలు విధించారు. అయితే రెండు నెలల గా మంతనాలు జరిపి అధిక మొత్తంలో చేతులు మారడంతో ఇప్పుడు అక్రమ నిర్మాణానికి అధికారుల వత్తాసు పలికి అక్రమ భవన నిర్మాణానికి పరిమిషన్ మంజూరు చేశారా అంటూ పలువురు చర్చించుకుని సున్నారు. ప్రభుత్వ భవనాలు ఎదుటే గల ప్రభుత్వ భూమికి రక్షణ లేకుండా పోతున్నదని ఇటు రెవెన్యూ,ఆటో మండల ప్రజా పరిషత్ కార్యాలయాలకు నిత్యం అధికారులు ఇదే దారిన తలవంచుకొని పోతున్నారనీ ఇక్కడ జరుగుతున్న అక్రమ నిర్మాణం ఎవరి కంటే పడలేదా ప్రభుత్వ భవనాలకు రక్షణ లేదు మరి బయట ప్రాంతాల్లో గల ప్రభుత్వ భూములకు రక్షణ ఎక్కడ ఉంది చుట్టూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా సంబంధి అధికారులు కళ్ళు తెరిచి అక్రమ భవనిర్మానాన్ని అడ్డుకోవాల్సిందిగా పలువురు కోరుతున్నారు. గ్రామ పంచాయతీ అప్రూవల్ లేకనే అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఇంకనైనా జిల్లాస్థాయి అధికారులు స్పందించి అక్రమనిర్మాణాన్ని చేపడుతున్న వారికి మరియు ప్రోత్సహించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. అనే వార్తకు స్పందించిన రెవిన్యూ అధికారులు సదరు వివాద స్థలాన్ని సర్వే చేసి డాక్యుమెంట్ ప్రకారం నిర్మాణాలు చేసుకోవాలని మార్కింగ్ వేశారు. స్థల యజమాని కూడా అధికారులు చెప్పినట్లు నిర్మాణం చేసుకుంటామని తెలియజేశారు.

## రాజానగరం నుండి అనపర్తి ఆర్ & బి రోడ్డు నిర్మాణం
# శరవేగంగా పనులు

**శంకుస్థాపన కార్యక్రమంలో జనసేన పార్టీ ఎమ్మెల్యే బత్తులు బలరాం**


**తూర్పుగోదావరి /రాజానగరం ఏప్రిల్ 24 సూర్య న్యూస్:** నియోజవర్గంలో రాజానగరం నుండి అనపర్తి వెళ్లే ఆర్ %ు% బి రోడ్డు నిర్మాణం లో భాగంగా మల్లంపూడి, ముక్కినాడ






గ్రామాల్లో జరుగుతున్న పనులను గురువారం నాడు స్థానిక శాసన సభ్యులు బత్తుల అధికారులతో కలిసి పరిశీలించారు. అలాగే స్థానికంగా ప్రజలతో మమేకమ వుతూ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ రాజానగరం నుండి అనపర్తి ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణ పనులను ఈ రోజు అధికారులు మరియు కాంట్రాక్టుల తో కలసి పరిశీలిం చామని త్వరితగతిన రోడ్డు పనులు పూర్తి చేసి అందుబాటులో తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండలంలో హనుమాన్ జయంతిని ప్రశాంతంగా జరిపిన
# పోలీసులకు సన్మానం



**హొళగుంద ఏప్రిల్ 24 సూర్య న్యూస్:** మండలంలో హనుమాన్ జయంతి ఉత్సవాలను ఘనంగా మరియు ప్రశాంతంగా ముగియటంలో సహకరించిన పోలీసులకు గురువారం హనుమాన్ యూత్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఈఎస్ఐ దిలీప్ కుమార్ ను వారు శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించి హనుమాన్ జయంతి నందు పోలీసు సేవలు ఎనలేనివని కొనియాడారు. హనుమాన్ జయంతిని శాంతియుతంగా ప్రశాంతంగా ముగియటం కోసం పోలీసులు పడిన శ్రమ ఇంత అంతా కాదని వారి శ్రమ లెక్కించలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ సభ్యులు ఏఈఎన్. ప్రసాద్, చిదానంద, కాశీ విశ్వనాథ్, మహేష్, డాక్టర్ బిశ్వాస్, తిక్క స్వామి, తుంబలం సిద్ధప్ప, సిద్దేటి, వెంకటగిరి, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఏవో దశరథ రామిరెడ్డి అవినీతి బాగోతంపై
# జడ్పీ సీఈవో విచారణ

**అద్దంకి కార్తీక కమిషనర్ కు ఫిర్యాదు**

**విడవలూరు ఏప్రిల్ 24సూర్య న్యూస్** మండల కేంద్రమైన విడవలూరు ఎంపీడీవో ఆఫీసులో ఏవో గా ఇన్చార్జి ఎంపీడీవో గా పనిచేసిన దశరథ రామిరెడ్డి కాలంలో అవినీతి బాగోతం జరిగిందని అద్దంకి కార్తీక్ కమిషనర్ కు ఫిర్యాదు చేయడంతో జడ్పీ సీఈవో విద్యారమ విచారణ చేపట్టారు. మీ విచారంలో జనరల్ నిధులు 15 ఫైనాన్స్ నిధులు ఎన్ ఆర్ జి ఎస్ వర్కులు సంబంధించి క్యాష్ బిల్లులు లేకపోవడంతో ఏవో దశరథరామిరెడ్డి వారం రోజులు గడువు అడిగినాడు. 67 లక్షల రూపాయలు కు బిల్లులు సబ్మిట్ చేయాలని ఆమె ఆదేశించారు. ఈ విచారణలో జిల్లా పరిషత్ ఏవో రాజశేఖర్, ఎంపీడీవోలు నగేష్ కుమారి, వెంకట సుబ్బారావు, ఏవో దీవెనమ్మ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సెల్లార్ లో టౌన్ ప్లానింగ్

**ఏసీబీగా మారిన బాబి చేతులెత్తేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు**

**విశాఖపట్నం/గోపాలపట్నం ఏప్రిల్ 24 సూర్య న్యూస్:** జీవీఎంసీ జోన్8,92 వార్డ్ గణేష్ నగర్ సచివాలయం సంఖ్య 479 కుమార్ క్లస్టర్లో 1086/4735/బి/జెడ్8/జిఓఎన్/2024 తో జి ప్లస్ వన్ నిర్మాణానికి అనుమతులు పొంది జి ప్లస్ త్రీ నిర్మాణాన్ని కొనసాగించారు ఈ నిర్మాణంపై టౌన్ ప్లానింగ్ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదు నిర్మాణం స్థానిక ఎమ్మెల్యే అనుచరుడు బాబి ఆధ్వర్యంలో జరిగింది పలు ఫిర్యాదులు రావడంతో ఏసిపి ఎమ్మెల్యే ఆఫీస్ కి ఫోన్ చేయగా నిర్మాణం జోలికి వెళ్లొద్దని ఎమ్మెల్యే ఆఫీస్ నుంచి ఫోన్ చేసి అధికారులకు హుకుం జారీ చేశారు బాబీ నిర్మించిన నిర్మాణాల్లో టౌన్ ప్లానింగ్ అధికారులు జోక్యం చేసుకోవద్దని ఎమ్మెల్యే ఆఫీస్ నుంచి ఫోన్ కాల్స్ వెళ్లినట్టు సమాచారం అనేకమైన పేద ప్రజలు నిర్మాణాలను చేసుకుంటుంటే వారిపై ఉక్కు పాదం మోపిన టౌన్ ప్లానింగ్ అధికారులు ఎమ్మెల్యే అనుచాడు కావడంతో బాబి నిర్మిస్తున్న నిర్మాణం జోలికి వెళ్లకుండా బాబీకి సహకరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులపై స్థానికులు మండిపడుతున్నారు బాబీ నిర్మించే అక్రమ నిర్మాణాలు ఇప్పటికే వందల సంఖ్యలో జోన్5,జోన్8లో నిర్మాణాలు జరిగాయి ఇల్లు కడితే బాబికి ముడుపులు ఇవ్వాల్సిందే లేదా నిర్మాణం కూలిపోతుంది బాబీ తెలియకుండా జోన్5 జోనెట్లో ఏ నిర్మాణం జరగకూడదు. చెప్పాలంటే పశ్చిమ నియోజకవర్గంలో ఏ నిర్మాణం జరగదు ఎమ్మెల్యే ప్రధాన అనుచరులని చెప్పుకుంటూ ఇటువంటి అనాధికారిక నిర్మాణాలకు పాల్పడుతున్న బాబీ తీరుపై నియోజకవర్గంలో స్థానిక ప్రజలు విమర్శ చేస్తున్నారు అసలు




ఎమ్మెల్యే అనుచరులు ఆనీ చెప్పుకుంటూ ఇటువంటి నిర్మాణాలకు పాల్పడడానికి కారణం ఏమిటి ఎమ్మెల్యే కి తెలుసా లేదా అన్నది స్థానిక ప్రశ్న ఏమైనాప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు ఏసీపి పాత్రను బాబీయే పోషిస్తున్నారని స్థానికులు అంటున్నారు ఇప్ప టికైనా జీవీఎంసీ కమిషనర్ ఈ అక్రమ నిర్మాణం పై దర్యాప్తు చేసి సహకరిస్తున్న అధికారులపై శాకావరం మన చర్యలు తీసుకోనీ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కమిషనర్ని, కలెక్టర్ వేడుకుంటున్నారు.

## మహానందిలో నందీశ్వరుడికి అభిషేకం



**మహానంది ఏప్రిల్ 24 సూర్య న్యూస్** ప్రముఖ శైవ క్షేత్రమైన మహానంది క్షేత్రంలో శుక్రవారం రోజున ప్రదోష కాలంలో అభిషేకము పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ వేద పండితులు రవిశంకర్ శర్మ అవధాని తెలిపారు. బహుళ త్రయోదశి పురస్కరించుకొని సాయంత్రం నాలుగు గంటల నుంచి ద్రవ్యాభిషేకం ఉంటుందన్నారు. నందీశ్వర స్వామి అభిషేకం లో పాల్గొనే భక్తులు అర్జిత సేవ టికెట్లతో హాజరు కావచ్చు అన్నారు.

## శ్రీ సత్య సాయి బాబా ఆరాధన మహోత్సవం




**మాచర్ల ఏప్రిల్ 24 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని విజయపురిసౌత్ గ్రామంలో గురువారం శ్రీ సత్య సాయి బాబా 14వ ఆరాధన మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక సాయి ప్రేమ మందిరంలో ఈ కార్యక్రమం అర్చకులు హనుమంత చారి ఆధ్వర్యంలో ఘనంగా సాగింది. ఈ సందర్భంగా స్వామి వారికి ఓంకారం, సుప్రభాతం, ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామి దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడంతో భక్తులు ఆధ్యాత్మికానందంతో పాటు అన్నసంతృప్తిని పొందారు.

## మట్టి అక్రమ తవ్వకదారులపై చర్యలు తీసుకోవాలనీ
# తహశీల్దార్‌కు వినతి పత్రం

**బిజెపి మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్**

**మహబూబాబాద్ ఏప్రిల్ 24 సూర్య న్యూస్:** బయ్యారం మండలంలో గత కొన్ని రోజులుగా సోలేం వారి కుంట నుండీ అక్రమంగా మట్టితవ్వకాలు నిర్వహిస్తూ



కొంతమంది విలేకరుల ముసుగులో మట్టి,ఇసుక అక్రమ వ్యాపారం చేస్తూ లక్షలు గడిస్తున్నారు. ఈ అక్రమ వ్యాపారానికి విలేకరుల కార్డు అడ్డుపెట్టుకొని అధికారులను భయభ్రాంతులకు గురి చేస్తూ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా బెదిరిస్తు వారు ఈ అక్రమ వ్యాపారం సాగిస్తున్నారనీ బయ్యారం మండల బిజెపి నాయకులు నాయిని శ్రీనివాస్ ఆరోపించారు. బుధవారం సోలం వారి కుంటలో రెవిన్యూ,మైనింగ్,ఇరిగేషన్ అధికారుల అనుమతి లేకుండా మట్టి తవ్వాకాలకు ఉపయోగించిన జెసిబి నెంబర్ టిఎస్ 04 ఎఫ్ జీ 9714 నెంబర్ గల వాహనాన్ని దానితో పాటు మట్టి తొలకానికి వినియోగించిన టీఎస్-26-8872 నెంబర్ గల ట్రాక్టర్ ను సీజ్ చేసి మట్టి అక్రమదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం బయ్యారం మండల తహశీల్దార్ బి.విజయకు వినతి పత్రం అందజేశారు. గత సంవత్సరం కూడా ఈ మట్టి మాఫియా దారుల ఆగదాలకు దామర చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపిన ఆ గుంతల వల్ల జినక గౌతమ్ అనే 10 వ తరగతి చదువుకునే విద్యార్థి పడి మృతి చెందారని గుర్తు చేశారు. ఒక విద్యార్థి మరణానికి కారణామై మరోవైపు ప్రభుత్వ ఆధాయానికి గండి కొట్టి ప్రజల సొత్తును దోచుకుపోయే ఈ అక్రమ మట్టిదారులపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వము,ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోకపోతే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు తప్పవని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గతంలో ఉన్న సాయిరాం నర్సింగ్ హోమ్‌లో నేను

**ఎటువంటి వైద్య సేవలు అందించడం లేదు**

**నాది ధీరన్ మెడికేర్ హాస్పిటల్ మాత్రమే.... డాక్టర్ కె ఎస్. రఘు**

**ఎమ్మిగనూరు టౌన్ ఏప్రిల్ 24 సూర్య న్యూస్** కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు పట్టణంలోని వీవర్స్ కాలనీ లోని గతం లో ఉన్న సాయిరాం నర్సింగ్ హోమ్ నేను ఎటువంటి వైద్య



సేవలు అందించడం లేదని, ప్రస్తుతం నాకు సంభందించిన ధీరన్ మెడికేర్ హాస్పిటల్ మాత్రమేనని గురువారం ధీరన్ మెడికేర్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ధీరన్ మెడికేర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ కె ఎస్. రఘు పేర్కొన్నారు. ఈసందర్భంగా డాక్టర్ కె ఎస్. రఘు మాట్లాడుతూ గతం లో ఉన్న సాయిరాం నర్సింగ్ హోమ్ వైద్యునిగా సేవలందించానని, అందుకే చాలా మందికి సాయిరామ్ డాక్టర్ రఘు గా పేరుందని, దానిని ఆసరా గా చేసుకుని కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తూ, ఇప్పటికి డాక్టర్ రఘు ఇంకా సాయిరామ్ నర్సింగ్ హోమ్ లో ఉన్నాడని, ఎన్ టీ ఆర్ వైద్య ఆరోగ్య శ్రీ సేవలు కూడా అందిస్తున్నామని కొంతమంది పేషంట్ లను పంపిస్తున్నారన్నారు. దానిని పూర్తిగా ఖండిస్తున్నానని తెలిపారు. అంతేగాకుండా ఇప్పటికి గతం లో ఉన్న సాయిరాం నర్సింగ్ హోమ్ లో నా పేరు పైనే ఎన్ టీ ఆర్ వైద్య ఆరోగ్య శ్రీ సేవలు నిర్వహిస్తున్నారని దానిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశానని తెలిపారు. కనుక ప్రజలు కూడా ఇది పూర్తిగా గమనించి, డాక్టర్ సాయిరామ్ రఘు కాకుండా,ధీరన్ నర్సింగ్ హోమ్ డాక్టర్ కె ఎస్ రఘు గురించి ధీరన్ మెడికేర్ హాస్పిటల్ లో అందరికి అందుబాటులో ఉండే ఎన్ టీ ఆర్ వైద్య ఆరోగ్య శ్రీ సేవలను ఉపయోగించుకోవాలని కోరారు.

## పదవతరగతి ఫలితాలలో స్టార్ ప్యారడైజ్ హైస్కూల్
# విద్యార్థుల ప్రతిభ





**యాడికి ఏప్రిల్ 24 సూర్య న్యూస్ :** పదవ తరగతి పరీక్ష ఫలితాలలో యాడికి స్టార్ పారడైజ్ హైస్కూల్ విద్యార్థులు మంచి ప్రతిభను కనబరిచి ఉత్తమ మార్కులు సాధించారు. 15మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవగా 15 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని స్కూల్ యాజమాన్యం తెలియజేశారు. స్టార్ పారడైజ్ హై స్కూల్ విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించడంతోపాటు సుబియా సుల్తానా 582 /600 మార్కులు సాధించి స్కూల్ టాపర్ గా నిలిచింది. జయలక్ష్మి -576,తేజ -548,మౌనిక -541,నందిని -537,చేతన -524,కృపా జ్యోతి -520,ఖాజా నవాజ్ -513,ఇందు -511,జాన్సీ లక్ష్మి-488,గరుడ శేఖర్ రెడ్డి-481,ప్రకాష్ రెడ్డి -463 నవ్య శ్రీ -457,హారిక -423,ఫర్హత్ -411 మార్కులు సాధించారు. పరీక్షకు హాజరైన వారు -15,, పాస్ అయిన వారు -15ఉత్తీర్ణత శాతం - 100% 500 పైగా మార్కులు సాధించినవారు-09 ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల మేనేజ్ మెంట్ నాగేంద్ర, రంగా, ఇలాహి, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

# ఎన్నికల ప్రచారాన్ని తలపిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్స్ : ఎస్ఎఫ్ఐ

**రాయదుర్గం ఏప్రిల్ 24 సూర్య న్యూస్** ఎన్నికల ప్రచారాన్ని తలపిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్స్ ఇంటింటా అడ్మిషన్స్ ప్రచారం కొనసాగిస్తున్నారని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బంగి శివ విలేకరుల సమావేశంలో తెలిపారు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బంగి శివ మాట్లాడుతూ రాయదుర్గం పట్టణంలోని కాకుండా నియోజవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్స్ నారాయణ. భావన. స్టోన్ వ్యాలీ. సెయింట్ థామస్. ఏవిఆర్.వాణి ఎస్ ఎల్ ఎన్. పీఎస్ఆర్. పివిఆర్. క్రీసెంట్ స్కూల్స్ యాజమాన్యాలు గత పది రోజుల నుంచే కాకుండా నిన్నటి రోజునే పది ఫలితాలు రాష్ట్ర ప్రభుత్వం వెలువడించడంతో విద్యార్థుల మార్కులు చూపిస్తూ తమ స్కూల్స్ గొప్పంటూ తమ స్కూల్స్ లో ఉంటే ఇలాంటి మార్కులు వస్తాయంటూ అన్ని పాఠశాలలు ప్రతి ఒక్కరు టీములుగా ఏర్పడి ప్రతి ఇల్లు ఇల్లు తిరుగుతూ స్కూల్స్ కరపత్రాన్ని అందజేసి ఇంట్లో ఉన్నటువంటి విద్యార్థుల వివరాలను సేకరించి ముందస్తుగానే




అడ్మిషన్లు నిర్వహిస్తున్నారు. ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు అయిన గవర్నమెంట్ స్కూల్స్ అయిన జూన్ మొదటి వారం నుంచి అడ్మిషన్లు చేసుకునే వేసులబాటు విద్యాశాఖ కల్పిస్తే కానీ వీరు మాత్రం తల్లిదండ్రులకు వారు స్కూలు గొప్పలు చెబుతూ అడ్మిషన్లను సేకరించి పనిలో నిమగ్నమయ్యారు. ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ముందుగానే పదవ తరగతి పుస్తకాలు విద్యార్థులకు అమ్మేసిన ప్రైవేట్ క్రిసెంట్ నారాయణ స్కూల్స్ వీరికి అమ్మడానికి ఎవరు అనుమతులు ఇచ్చారో కూడా అర్థం కావడం లే విద్యాశాఖ అధికారులకు తెలియాలి తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో గారు రాయదుర్గం నియోజవర్గ వ్యాప్తంగా ఉన్నటు వంటి మండలాల ఎంఈఓ లు అడ్మిషన్ల కోసం ప్రచారం నిర్వహిస్తూ అడ్మిషన్లు సేకరిస్తున్న ప్రైవేటు కార్పొరేట్ స్కూల్స్ పై చర్యలు తీసుకోవాలని తక్షణమే అలాంటి వారికి నోటీసులు సర్వ్ చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) గా తెలియజేస్తున్నాము. అడ్మిషన్లను విద్యాశాఖ అధికారులు నిలువరించకపోతే ఆయా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల ఎదుట ఆందోళనకు దిగుతామని హెచ్చరిక చేస్తున్నాము. కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ నాయకులు అనిల్ విష్ణు ఇర్ఫాన్ లోకేష్ సాయి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### టిడిపి సీనియర్ నేతలతో భేటీ అయిన...

## టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి

**రైల్వే కోడూరు ఏప్రిల్ 24 సూర్య న్యూస్:** రైల్వే కోడూర్ మాజీ సర్పంచ్ సీనియర్ నేత మురళీధర్ గౌడ్ ఆహ్వానం మేరకు రైల్వే కోడలు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ముక్కా రెడ్డి



హాజరై రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా రైల్వే కోడూరు పట్టణ అభివృద్ధి పార్టీ తెలుగుదేశం పార్టీ పల్ అంశాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తల్లెం రమణారెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ రవిరాజు మాజీ సర్పంచ్ మాధవరం పోడు రామరాజు నేతలు జనసేన నాయకులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యంతోనే పరిపూర్ణ ఆరోగ్యం

**-తూమకుంట సర్పంచ్ రత్నమ్మ**

**హిందూపురం ఏప్రిల్ 24సూర్య న్యూస్** సంపూర్ణ ఆరోగ్యానికి పారిశుద్ధ్యం తొలి మార్గమని హిందూపురం రూరల్ మండలం తూమకుంట సర్పంచ్ రత్నమ్మ పేర్కొన్నా రు.





గురువారం పంచాయితీ పరిదిలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులను ప్రారంభించారు. ఈ పనులను సర్పంచ్, సచివాలయ సిబ్బంది పర్యవేక్షించి, పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పాటించినప్పుడే ప్రజలు పూర్తి ఆరోగ్యంతో ఉంట రన్నారు. పారిశుద్ధ్యం, పచ్చదనం గ్రామాల అందాన్ని మరింత పెంచుతుందని, పంచాయితీ పరిధిలో పారిశుద్ధ్యన్ని మెరుగుపర్చడం తో పాటు చెట్లను పెంచి పచ్చదనాన్ని కాపాడాల్సిన భాధ్యత పంచాయతీ అధికారులతో పాటు ప్రజలపై కూడా ఉంటుంద న్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రత్నమ్మ, సచివాలయ సిబ్బంది పాల్గోన్నారు.

### ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్న

## వెంటనే నిధులు మంజూరు

**పేదల ఆరోగ్యానికి చంద్రబాబు భరోసా..మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు**

**రాజమహేంద్రవరం( సిటీ) ఏప్రిల్ 24.సూర్య న్యూస్ :** పేద ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భరోసా ఇస్తున్నారని, దానిలో భాగంగానే



ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్న వెంటనే నిధులు మంజూరు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాజమహేంద్రవరంలో ఇప్పటి వరకూ 82 మందికి రూ. కోటి 34 లక్షల చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద కోట్లాది రూపాయలు అదించడం జరిగిందన్నారు. తమ కూటమి అధికారంలోకి వచ్చిన ఈ పది నెలల కాలంలోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. గత వైకాపా ప్రభుత్వం ఐదేళ్లు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని నిర్లక్ష్యం చేయడం, ఆరోగ్య శ్రీ పథకాన్ని సక్రమంగా అమలు చేయకపోవడం వల్ల పేద ప్రజలు నానా అగచాట్లు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ తమ కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తోందని, ఎన్టీఆర్ వైద్య సేవ వర్తించని వారికి సహాయం అందించడం జరుగుతోందన్నారు. ఒక పక్క ప్రభుత్వ ఆసుపత్రులను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతూనే మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకున్న వారిని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకోవడం జరుగుతోందన్నారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా పెంచిన పెన్షన్లు ఇప్పటికే అందించడం జరుగుతోందని, అలాగే ఏడాదికి ఉచితంగా అందిస్తామన్న మూడు గ్యాస్ సిలెండర్లలో ఒక గ్యాస్ సిలెండర్‌ను గతేడాది దీపావళి రోజు నుంచే అందించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ ఏడాది నుంచి తల్లికి వందన పథకం కూడా ప్రారంభించడం జరుగుతుందని ఆదిరెడ్డి అప్పారావు పేర్కొన్నారు. ఏది ఏమైనా గత ఐదేళ్లు గడ్డు రోజులు కాగా కూటమి పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఏలుబడిలో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు.

### శ్రీశైలం ఘాట్ రోడ్లో రోడ్డు ప్రమాదం...

## తప్పిన పెను ప్రమాదం

**కర్ణాటక చెందిన టూరిస్ట్ బస్సు బ్రేకులు ఫెయిల్ 20 మందికి గాయాలు**

**శ్రీశైలం నల్లమల ఘాట్ రోడ్లో గురువారం ఉదయం దోర్నాల**

**శ్రీశైలం ఏప్రిల్ 24సూర్య న్యూస్ :** శ్రీశైలం ఘాట్ లో టూరిస్ట్ బస్సు బ్రేకులు ఫెయిల్ 20మందికి గాయాలు అయ్యాయి.శ్రీశైలం ఘాట్ రోడ్డులోని చిన్నారుట్ల వద్ద కర్నాటకకు



చెందిన టూరిస్ట బస్సు బ్రేక్ ఫెయిల్ కావడంతో పక్కనే ఉన్న కొండను ఢీ కొట్టింది.దీంతో బస్సు డ్రైవర్ కు తీవ్ర గాయాలు కాగా..బస్సులోని 20 మంది యాత్రికులు గాయపడ్డారు. బస్సు కొండ ను వేగంగా ఢీ కొట్టడంతో ముందు భాగం నుజ్జు నుజ్జు కగా.. ముందు టైర్లు బస్సు నుండి విడిపోయాయి. కర్నాటక నుండి ప్రముఖ ఆలయాల దర్శనార్ధం కోసం బయలు దేరిన ఈ యాత్రికులు, శ్రీశైలం మల్లన్న స్వామి దర్శనం కోసం వెళుతుండగా వారి బస్సు ప్రమాదానికి గురైనది.గాయపడిన వారిని 108 వాహనాల ద్వారా సుండిపెంటలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉంది. ప్రమాద సమయంలో బస్సులో 45 మంది యాత్రికులు ఉన్నారు.పెను ప్రమాదం జరిగిన ప్రాణా ప్రాయం తప్పడం తో యాత్రికులు ఊపిరి పీల్చుకున్నారు.

## ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు

**రెంటచింతల ఏప్రిల్ 24 సూర్య న్యూస్ :** జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా రెంటచింతల ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఎంపీడీవో సరోజినీ





దేవి అధ్యక్షతన ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది, మరియు %చీ=జు+గా% సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సరోజినీ దేవి మాట్లాడుతూ, "పంచాయతీరాజ్ వ్యవస్థ స్థానిక పరిపాలనకు ఆదార స్తంభంగా నిలుస్తోంది. ప్రజల సహకారంతో గ్రామీణాభివృద్ధిలో ముందడుగు వేయాలి" అన్నారు. గ్రామస్థాయిలో అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజల భాగస్వామ్యంపై కీలక చర్చలు చోటుచేసుకున్నాయి. కార్యక్రమంలో సుమంత్ రెడ్డి, రామకృష్ణ, శ్రీనివాసరావు లు ప్రసంగిస్తూ, గ్రామాల్లో వనరులను సమర్ధవంతంగా వినియోగించి, సంక్షేమ పథకాల అమలులో పంచాయతీలను కీలక భాగస్వాములుగా మార్చుకోవాలని సూచించారు.

### కులం పేరుతో రాజకీయం చేయటం కాదు

# దమ్ముంటే రాజకీయంగా ఎదుర్కో..

**ఆడదానినని ఏం మాట్లాడినా పడుతుందిలే అంటే...ఇక్కడ శశికళ ఆడపులి**

**ఆంధ్ర - కర్ణాటక విభేదాలు కాదు...పదవి ఉంది వీలైతే అభివృద్ధి చేసి చూపించండని సవాలు విసిరిన శశికళ కృష్ణమోహన్**

**ప్రజా సమస్యలను పరిష్కరించడంలో,కురువల సమస్యలు పరిష్కరించటంలో దృష్టి సారించాలి**

**కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప కు వైకాపా జిల్లా మహిళా అధ్యక్షురాలు శశికళ సూచన**

**ఆలూరు (రూరల్) ఏప్రిల్ 24 సూర్య న్యూస్:** ఆదోని డివిజన్లో తెలుగుదేశం పార్టీ తరఫున కురువ కార్పొరేషన్ చైర్మన్ గా ఉన్న మాన్వి దేవేంద్రప్ప తనపై మహిళ అనే నేపంతో అవాకులు చావాకులు మాట్లాడారని అలాంటి వారి మాటలను తాను ఎప్పుడూ కూడా పట్టించుకోనని అయితే కుల ప్రాతిపదికన తనపై ఆయన రాజకీయం చేయటంపై వైకాపా జిల్లా మహిళా అధ్యక్షురాలు మొలగవల్లి శశికళ కృష్ణమోహన్ గురువారం స్థానిక ఆలూరు పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఒక మహిళ తనవంతుగా ఆంధ్రా నుండి కర్ణాటకకు వలస వెళ్లి అక్కడ రాజకీయంగా కార్పొరేటర్ గా ,డిప్యూటీ మేయర్ గా పని చేశారని తనపై గర్వించాల్సింది పోయి ఆంధ్ర కర్ణాటక అంటూ ప్రాంతీయ విభేదాలు సృష్టించటం, రాజకీయం చేయటం మాన్వి దేవేంద్రప్ప అంతరాత్మకే వదులుతున్నానని ఆమె అన్నారు. కొందరు ఉన్న ఊర్లో పనులు దొరకక వలస వెళుతుంటారు అయితే అలాంటివారు ఇక తమ స్వగ్రామానికి సంబంధం లేదా, తాను ఆలూరు మండలంలోని మొలగవల్లి గ్రామానికి చెందినదిగా ఉంటూ తన భర్త ఇదే నియోజకవర్గంలోని హొళగుంద మండలం మర్లమడికి గ్రామానికి చెందిన వాడని తాము కేవలం వ్యాపారం రిత్యా మాత్రమే కర్ణాటకలో ఉంటున్నామని అలాంటప్పుడు తాము కర్ణాటక ఎలా అవుతుందని, అంతేకాకుండా ఇక్కడ నుండి వెళ్లి అక్కడ రాజకీయంగా బిజెపి పార్టీ ద్వారా ఎదగడం సహించలేకనే తమపై ఆయన ఆరోపణలు కుప్పిస్తున్నారని మండిపడ్డారు. అంతేకాకుండా ఆలూరు మండలం అరికెర గ్రామంలోని ఫీల్డ్ అసిస్టెంట్ బండారి ఈరన్నకు తమవంతుగా తాను పదివేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు ఓ జిగ్జాగ్ కుట్టు మిషన్ ను అందించానని, అంతేకాకుండా తమ అధినాయకుడు సైతం పార్టీ పరంగా మృతి చెందిన బండారి ఈరన్న కుటుంబ సభ్యులకు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారని, అయితే ఇదే విషయంపై తెలుగుదేశం నాయకులు కేవలం నామమాత్రపు హామీలను అందించి



ఇంతవరకు బాధితులకు ఎందుకు సహాయం చేయలేదని సహాయం చేసిన వారిపై ఇలాంటి అవాకులు చవాకులు మాట్లాడటం ఏంటని ప్రశ్నించారు. ప్రాంతీయ విభేదాలను కులవిభేదాలను ప్రోత్సహించే ఆయన ఇంటి పేరు ఏంటో ఆయన ఎక్కడి నుంచి వచ్చారో అలాగే వారి ఇంట్లో ఇప్పటికీ ముగ్గురు కర్ణాటకలో ఉద్యోగాలు చేస్తున్నారని దీనిపై ఆయన ఏం సమాధానం చెప్తారో చెప్పాలని ప్రశ్నించారు. ఆదోని మంత్రాలయం ఆలూరు హొలగుంద తదితర మండలాలలో ఇప్పటికీ ఇక్కడి స్థానికులు కన్నడ భాషను మాట్లాడుతారని అయితే అలాంటి వారిపై భేదాభిప్రాయాలు ఎందుకు చూపిస్తున్నారో చెప్పాలన్నారు. అంతేకాకుండా కులప్రస్తావన తీసుకువచ్చిన కురువ కార్పొరేషన్ చైర్మన్ కు తెలియదా ప్రతి సామాజిక వర్గంలో వివిధ పార్టీల నుంచి నాయకులు కార్యకర్తలు ఉంటారని, అయితే ఎప్పుడూ కూడా తాను సంఘం పేరుతో రాజకీయం చేయలేదని గత 20 సంవత్సరాలుగా సంఘానికి పాటుపడుతూనే ఉన్నానని శశికళ కృష్ణమోహన్ అన్నారు. పార్టీలకు అతీతంగా పని చేసేదే సంఘమని, అలాంటి సంఘానికి కుల ప్రాంత భేదాలలో అంటించి రాజకీయం చేయరాదని హితవు పలికారు. అంతేకాకుండా తమ ప్రభుత్వం ఉంది తాము ఏమి చేసినా నడుస్తోందని ఏం మాట్లాడినా పడి ఉంటారులే అని అనుకుంటే తాను మాత్రం ఊరుకునేది లేదని ఇలాంటి ప్రభుత్వం పేరు చెప్పి, కులం పేరుతో రాజకీయం చేసేవారిని తాను మాత్రం ఉపేక్షించేది లేదని మండిపడ్డారు. తమ చేతనైతే తమకు ప్రస్తుతం తెలుగుదేశం ప్రభుత్వం ఓ పదవిని కట్టబెట్టిందని, ఇప్పటికైనా తాము స్వలాభం కోసం కాకుండా ప్రజా సమస్యల పట్ల, మరియు ఎన్నో ఏళ్లుగా కురువ కులస్తులు ఎదురుచూస్తున్న మాదాసి, మా దారి కురువలను ఎస్టీ జాబితాలో చేర్చడం మరియు మరిన్ని సమస్యలపై ఇప్పుడైనా ప్రజా పోరాటాలు చేసి సమస్యలు పరిష్కరించేలా పని చేయాలి కానీ ఇతరులను కించపరిచేలా మాట్లాడరాదని హితవు పలికారు. అంతేకాకుండా తమపై లేనిపోని ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని, తప్పకుండా పరువు నష్టం దావాను వేసి తనపై వచ్చిన ఆరోపణలను ఖండిస్తానని అన్నారు. కురువలంటూ చెప్పుకొచ్చే ఆదోని గుడిసె శివన్న ఇంతవరకు కురువలకు చేసింది ఏమీ లేదని అన్నారు.తమలాగా అవాకులు చవాకుల హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేయాలేదనీ, ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు, ఉచిత సిలిండర్లు, నిరుద్యోగ భృతి, సూపర్ సిక్స్, తల్లికి వందనం అంటూ అమలు కానీ హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేయలేదని, ఈ విషయాన్ని అందరూ గమనించాలని అన్నారు. ఇప్పటికైనా తనపై అభియోగాలు వేసే ముందు కాస్త ఆలోచన చేసి అభియోగాలు వేయాలని లేదంటే తాను మాత్రం ఊరుకునేది లేదని, తనపై ప్రెస్ మీట్లను ఇచ్చిన వారికి ఆమె తీవ్రంగా మండిపడ్డారు. ఇప్పటికైనా రాజకీయాలు వేరే కుల సంఘాలు వేరే అన్న విషయాన్ని గమనించాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె భర్త మార్లమడికి కృష్ణమోహన్, ఎండి హళ్లి రంగస్వామి, తదితర వైకాపా శ్రేణులు, కార్యకర్తలు, కుల బాంధవులు పాల్గొన్నారు.

### జమ్మూ కాశ్మీర్ పహల్ గామ్ ప్రాంతంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా

## ఖండిస్తున్నాను :పిక్కి నాగేంద్ర

**కొవ్వూరు ఏప్రిల్ 24 సూర్య న్యూస్ :** కాశ్మీర్ పహల్గాం దాడికి నిరసనగా కొవ్వూరు పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ కార్యక్రమం సంస్కృత పాఠశాల నుంచి





విజయ విహార్ కూడలి వరకు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ అభం శుభం తెలియని పర్యాటకులపై ఉగ్రముకలు చేసిన దాడిని యావత్తు దేశ ప్రజలు ముక్తకంఠంతో తీవ్రంగా ఖండిస్తున్నారు ప్రశాంతంగా ఉన్న భారత దేశంలో అలజడి సృష్టించడానికి మన శత్రుదేశాల ఉగ్రవాదులు పన్నాగం పన్నారు అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , మరియు కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా ఈ దుశ్చర్యాన్ని తీవ్రంగా ఖండించారు అంటు మన కేంద్ర ప్రభుత్వం కూడా తప్పకుండా దెబ్బకు దెబ్బ అంటు బారీ దెబ్బ కొట్టి చూపిస్తుందన్ని ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను అంటు క్షతగాత్రులు త్వరితగతిన కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పిల్లలమర్రి కృష్ణ బోడపాటి ముత్యాలరావు తాడిమల్ల విజయ వాణి చెరుకూరి సాయిరాజు త్వరగా విజయభాస్కరరావు గోపిశెట్టి శివకృష్ణ కొండపల్లి రత్న సాయి భరద్వాజ శర్మ సీనియర్ నీవాది టివిన్వి రమణమూర్తి విశ్రాంత ఉద్యోగి గోవర్ధనం శ్రీనివాస్ మూర్తి గోలింగాచార్యులు గూడపాటి శ్రీహరి మరియు విద్యార్థులు పాల్గొన్నారు అని పిక్కి నాగేంద్ర (బిజెపి జిల్లా అధ్యక్షులు) తెలిపారు.

### పుట్టినరోజు సందర్భంగా

## అగాపే ఆశ్రమంలో అన్నదానం

**యాడికి ఏప్రిల్ 24 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు, లో గల రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో భీమిరెడ్డి ప్రియాంక రెడ్డి 32వ పుట్టినరోజు



శుభ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఉద్యోగరీత్యా ప్రియాంక ,భర్త భీమిరెడ్డి విజయ్ కాంత్ రెడ్డి అమెరికాలో నివాసం ఉంటున్నారు. ఇందు నిమిత్తమై అనంతపురంలో నివాసం ఉంటున్న తన అత్తా చంద్రకళ, మామ భీమిరెడ్డి ఎర్ర నాగిరెడ్డి వారి కోడలు ప్రియాంక ఇక్కడికి రాలేక పోయినప్పటికీ పుట్టినరోజు వేడుకను చేయాలని ఎంతో ప్రేమతో కోరుకున్నారు.కోరుకున్నట్టుగానే మంచి విందు ఏర్పాటు చేయించి యాడికి లోని అగాపే ఆశ్రమంలోని నిరాశ్రయులకు అన్నదానం చేశారు. కుటుంబ సభ్యులు మరిది గిరీష్ రెడ్డి, నాయనమ్మ ఈశ్వరమ్మ, బంధుమిత్రులు పాల్గొన్నారు.ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా ఆమెకు శుభాకాంక్షలు తెలియజేసి వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

## చౌడేపల్లి వైకాపా మండలాద్యక్షులు గా నాగభూషణం రెడ్డి

**చౌడేపల్లి ఏప్రిల్ 24 సూర్య న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం లో భాగంగా చిత్తూరు జిల్లా, పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి మండల అద్యక్షులు గా పెద్దకొండామర్రి కి చెందిన గౌడప్ప గారి నాగభూషణం రెడ్డి ని నియమిస్తూ ఆపార్టీ కేంద్రకార్యాలయం నుండి ఆదేశాలు వచ్చాయి. నాగభూషణం రెడ్డి కి పదవి వరించడం తో మండలంలో వైకాపా శ్రేణులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పార్టీకి



పూర్వవైభవం తీసుకొని వస్తానని, నా పైన నమ్మకం ఉంచి నాకు ఈ పదవిని కట్టబెట్టిన శాసన సభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి, పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కి, పార్టీ అద్యక్షులు జగన్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పదవ తరగతి ఫలితాల్లో "విజన్ ట్యూషన్" విద్యార్థుల విజయకేతనం







**యాడికి ఏప్రిల్ 24 సూర్య న్యూస్ :** 2025 పదో తరగతి ఫలితాల్లో విజన్ ట్యూషన్ విద్యార్థులు తమ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అద్భుతమైన మార్కులు సాధించారు.ఇందులో ఏ.దేదీప్య 581 మార్కులు, ఏ.యాస్మిన్ 573 మార్కులు, ఎస్.విక్రమ్ రెడ్డి 570 మార్కులు, బి.తరిణి 566 మార్కులు, వి.సంపత్ కుమార్ 556 మార్కులు, బి.భాగ్యలక్ష్మి 550 మార్కులు, జి.సాయి దీపిక 547 మార్కులు, వి.మహమ్మద్ అర్ఫాజ్ 543 మార్కులు, సి. చంద్రకళ 541 మార్కులు, సి. వరలక్ష్మి 538 మార్కులు, ఆర్.లక్ష్మీ ప్రసన్న 537 మార్కులు, కే.సుజీ 524 మార్కులు,ఆర్.లక్ష్మీ ప్రసన్న 517 మార్కులు, సి. మోహన్ కృష్ణ 517 మార్కులు సాధించడం జరిగినది... ప్రతి రోజు ఉదయం 6గంటలకే ట్యూషన్ కి వచ్చి 8గంటలకు జడ్పీ హై స్కూల్ మరియు మోడల్ స్కూల్ కి వెళ్లి తిరిగి 5గంటలకు ట్యూషన్ కి వచ్చి రాత్రి 8గంటల వరకు కష్ట పడి చదివి ఈ మార్కులు సాధించామని, ఈ విజయానికి జడ్పీ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్ మరియు విజన్ ట్యూషన్స్ ఉపాధ్యాయ బృందం కారణం అని విద్యార్థులు తెలిపారు.. సహకారం అందించిన తల్లిదండ్రులకు విజన్ యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు.

### రహదారి ప్రమాదాల నియంత్రణకు

# సత్వర చర్యలు చేపట్టండి

**: జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్**

**నంద్యాల ఏప్రిల్ 24 సూర్య న్యూస్ :** రహదారి ప్రమాదాల నివారణ కోసం సత్వర చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను



ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రహదారుల భద్రత సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో నంద్యాల ఎఎస్పీ మంద జవాలి అల్ఫోన్స్, ఆర్అండ్‌బీ ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, ఆత్మకూరు డిఎస్పీ రామాంజనేయులు, ఆళ్లగడ్డ డిఎస్పీ ప్రమోద్, నంద్యాల మున్సిపల్ కమీషనర్ నిరంజన్ రెడ్డి, ఎన్హెచ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ రహదారి ప్రమాదాల నివారణ కోసం సత్వర చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గత జిల్లా రహదారి భద్రతా సమావేశంలోనే నంద్యాల జిల్లా నేషనల్ హైవే ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ లో బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించినప్పటికీ ఇంకా పూర్తి చేయలేదని... వాటిని త్వరితగతిన ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని నంద్యాల మున్సిపల్ కమీషనర్ ను జెసి ఆదేశించారు. ఆర్ అండ్ బి శాఖ ఏర్పాటు చేయాల్సిన స్పీడ్ బ్రేకర్స్, మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేయాల్సిన విద్యుత్ వెలుగుల ఏర్పాటు పనులు, నేషనల్ హైవే పరిధిలో అవసరమై గుర్తించిన ప్రదేశాల్లో బ్యార్కేడ్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఎన్హెచ్ 40 చాబోలు సమీపంలో ప్రమాదాల నివారణ కోసం బ్యార్కేడ్స్ ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. అలాగే శాంతిరాం ఆసుపత్రి దగ్గర కూడా బ్యార్కేడ్స్ తో పాటు ఇల్యూమినేషన్ లైట్స్ ఏర్పాటు చేయాలన్నారు. రైతునగరం రోడ్డు వైపు ఉన్న పాట్ హోల్స్ అన్నిటిని క్లియర్ చేసామని ఆర్ అండ్ బీ ఎస్ఈ జాయింట్ కలెక్టర్ కు వివరించారు. అహోబిలం బైపాస్ రోడ్డు నుండి నంద్యాలకు వచ్చే వాహదారులు ఆపోజిట్ దారిలో రావడం వల్ల ప్రమాదాలకు గురయ్యే అవకాశం వుందని వాటి నివారణ కోసం సి-కర్వ్ బ్లాక్స్ ఏర్పాటు చేయాలని, చిన్నకందుకూరు రోడ్డు దగ్గర కూడా సర్వీసు రోడ్డులో వెళ్లకుండా ఆపోజిట్ దారిలో వెళు న్నారని, అదే విధంగా చాగలమర్రి గ్రామం మద్దూరుమెట్ట దగ్గర కూడా వాహనదారులు సర్వీసు రోడ్డులో వెళ్లకుండా ఆపోజిట్ రావడం వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆళ్లగడ్డ డిఎస్పీ వివరించగా క్షేత్ర స్థాయి పరిశీలించి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఎన్హెచ్ అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా కుల్లూరు రాస్తా దగ్గర ఒక్కవైపు మాత్రమే స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేశారని ఇంకొక వైపు కూడా స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని, ఆల్ఫా కాలేజ్ దగ్గర ఆర్టీసీ బస్సులు సూచించిన ప్రదేశంలో నిలబడేలా చూడాలని ఆళ్లగడ్డ డిఎస్పీ జాయింట్ కలెక్టర్ ను కోరారు. జిల్లాలో మొత్తం 23 బ్లాక్ స్పాట్స్ ఉన్నాయని అందులో 11 పూర్తి కాగా, ఇంకా 12 పెండింగ్ ఉన్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. డోన్ మండలం ఉంగరాలగుండ్ల దారిలో రైలింగ్ పెండింగ్ ఉందని అందువల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఎన్హెచ్ అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. రహదారి ప్రమాదాలు జరిగినప్పుడు గాయపడిన వారిని ఆసుపత్రిలో చేర్చేలా ఐరాడ్ తో సమన్వయం చేసుకోవాలన్నారు. డోన్ ఎన్హెచ్ 40 ప్రాంతంలో ప్రమాదాల నివారణ కోసం సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని డోన్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కోరారు. హిట్ అండ్ రన్ కేసుల వివరాలను ఎప్పటికపుడు నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వందేమార్ట్ పార్కింగ్ స్థలంలో ఇతర వస్తువులు ఉంచడం వల్ల పార్కింగ్ కు ఇబ్బంది అవుతుందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని, నూనెపల్లె జంక్షన్ నుండి అయ్యలూరు మిట్ట వరకు మెరుగైన విద్యుత్ సరఫరా లేవని వాటిని ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ నంద్యాల మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. ఆర్ అండ్ బీ రోడ్ల మీద మార్కింగ్స్ వేయాలని, కొన్ని ప్రాంతాల్లో డస్ట్ బిన్స్ రోడ్డు మీద పెడుతున్నారని వాటికి తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. నగరంలోకి హెవీ లోడ్ వాహనలు ఏ సమయంలో రావాలి అనే బోర్డులు ఏర్పాటు చేయాలని, అదే విధంగా తర్ధూరు, నాగలూటి ప్రాంతంలో అప్రోచ్ రోడ్డుకు స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని పోలీసు వారు కోరారు.

## ఉత్తమ ఎంపీడీవో గా అల్లా బకాష్

**జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు**





**రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 24 సూర్య న్యూస్** విధి నిర్వహణలో అంకితభావంతో విధులు నిర్వహించి, ఇటు ప్రజలతోనూ అటు అధికారులతోనూ కలిసి మెలిసి అభివృద్ధికి అడుగులు వేసిన చిప్పగిరి ఎంపీడీవో అల్లా బకాష్ కు ఉత్తమ ఎంపీడీవో అవార్డు లభించడం ఆశించదగ్గ విషయమని అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గురువారం పంచాయితీ దినోత్సవ సందర్భంగా కర్నూల్ కలెక్టర్ రంజిత్ భాష చేతుల మీదుగా చిప్పగిరి ఎంపీడీవో అల్లా బకాష్ బెస్ట్ ఎంపీడీవో అవార్డు అందుకున్నారు. అదేవిధంగా చిప్పగిరి పంచాయతీ కార్యదర్శి ప్రమీల బెస్ట్ పంచాయతీ కార్యదర్శి అవార్డును కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అల్లా బకాష్ మాట్లాడుతూ తనకు అవార్డు రావడానికి తోటి ఉద్యోగస్తులు గ్రామస్థాయి అధికారులు అందరూ ఈ అవార్డు తనకు అందిందన్నారు. ముమ్ముందుకు మండలంలోని అధికారులు అందరి సహకారంతో ఇంకా అభివృద్ధి చేసి ఇంకా ఎన్నో అవార్డులు అందరు అందుకునే విధంగా కృషి చేస్తామన్నారు.

## ఎఫ్ఆర్ హై స్కూల్ విద్యార్థులను అభినందించిన కరస్పాండెంట్ పి.రఘునాథ్

**దేవనకొండ ఏప్రిల్ 24సూర్య న్యూస్ :** పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఎఫ్ఆర్ హై స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని కరస్పాండెంట్ రఘునాథ్,







ప్రధానోపాధ్యాయులు ఉచ్చిరప్ప తెలిపారు. గురువారం రోజుఎఫ్ ఆర్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన అభినందన సభలో వారు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. దేవనకొండ మండలంలో అన్ని పాఠశాలల కన్నా మెరుగైన ఫలితం సాధించిన బండారి అఖిల 556 మార్కులు సాధించిన విద్యార్థిని అభినం దించారు. అలాగే విజయ్ కుమార్ 516 మార్కులు, నిజాముద్దీన్ 5 13 మార్కులు, తరుణ్ 506మార్కులు, చరణ్ 501 మార్కులు, అలాగే ఈ పాఠశాలలో చదివి మంచి మార్కులు సాధించిన విద్యార్థులు అందరిని వారు అభినందించారు. విద్యార్థుల మంచి భవిష్యత్తుకు పదవ తరగతి పరీక్ష పునాది వంటిదని అన్నారు. ఆ తర్వాత చదివే ఇంటర్మీడియట్ లో మంచి కోర్సులు తీసుకొని విద్యార్థులు తన బంగారు భవిష్యత్తుకు పునాదాలు వేసుకోవాలని అన్నారు. విద్యార్థులు సాధారణ విద్య కన్నా సాంకేతిక విద్య వైపు విద్యార్థులు దృష్టి సారించాలని వారన్నారు అప్పుడే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఏర్పడుతుందని, భవిష్యత్తుకు మంచి భరోసా లభిస్తుందని అన్నారు. విద్యార్థులు బాగా బాగుగా చదువుకుని భవిష్యత్తులో భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆశీర్వదించారు.అలాగే ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రావణి, లక్ష్మీదేవి, స్రవంతి, రంగస్వామి, ఎస్ఎండి భాష, షబానా, గోపాల్,రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్లో రెవెన్యూ అధికారుల సమావేశం

**ఆర్ వో సమావేశం నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి ...నీటి పన్నుల వసూళ్ల పై వ్యక్తిగత పర్యవేక్షణ చెయ్యడం తప్పనిసరి: జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి**

**రాజమహేంద్రవరం (సిటీ) ఏప్రిల్ 24సూర్య న్యూస్:** నీటి తీరువా పన్నుల వసూళ్ల లో ఇరిగేషన్ కాలువ కింద ఒక పంట, రెండు పంటల సాగు విస్తీర్ణం అనుసరించి ఉండాలని, గతంలో నిర్ధారణ చేసిన విస్తీర్ణం అనుసరించి లక్ష్యాలు నిర్ధారించడం జరిగిందని, వాటికి కట్టుబడి ఉండాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు.గురువారం ఉదయం క్షేత్ర స్థాయి రెవెన్యూ అధికారులు సమావేశం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు , డి ఆర్వో టి సీతారామ మూర్తి లతో కలిసి కలెక్టరు రెవెన్యూ అంశాలు , పీజీఆర్ఎస్ , రీ సర్వే లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, మండల వారీగా వాటర్ యూజర్స్ అసోసియేషన్ వివరాలు ప్రచురించాలన్నారు. ఇందుకు సంబంధించి రెవెన్యూ అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి స్థాయిలో నీటి తీరువా పన్నుల వసూళ్ల పై వ్యక్తిగత పర్యవేక్షణ చెయ్యడం జరుగుతున్నట్లు తెలిపారు. నీటి తీరువా పన్నుల వసూళ్ల పై వ్యక్తిగత పర్యవేక్షణ చెయ్యడం తప్పనిసరి అని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో 2,80,000 ఎకరాల ఆయకట్టు పరిధిలో సాగు విస్తీర్ణం ఉన్నట్లు వాటికి సంబంధించి రూ.2,84,51,378 మేర పన్నులు వసూలు చెయ్యాల్సి ఉందన్నారు. వాటిలో రూ . 2,00,11,361 (42.16%) మాత్రమే లక్ష్యాలను సాధించడం జరిగిందన్నారు. రాజమండ్రి డివిజన్ 40.57 %, కొవ్వూరు




డివిజన్ 43.75% మేర లక్షలు సాధించినట్లు తెలిపారు. మార్గదర్శకాల మేరకు జనవరి నెలాఖరారు నాటికి లక్ష్యాలను సాధించాల్సి ఉందన్నారు. ఆయకట్టు పరిధిలో సాగు విస్తీర్ణం నిర్ధారణ హెచ్చు తగ్గులను రెవెన్యూ, ఇరిగేషన్, వ్యవసాయ శాఖలు ఆధ్వర్యంలో నిర్ధారణ చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వస్తున్న అర్జీలను త్వరితగతిన పరిష్కరించే ప్రయత్నం చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. సగటున పిజిఆర్ఎస్ కు వొస్తున్న తొలి అయిదు అంశాలలో భూముల కొలతల్లో వత్యాసాలు (తేడాలు) , ఎల్ పి ఎమ్ కు చెందిన విభజన కోసం అర్జీలు , దిద్దుబాట్లు , మ్యుటేషన్, సరిహద్దు కొలతలు కు చెందినవి రావడం జరుగుతోందని పేర్కొన్నారు. రీ ఓపెన్ అవుతున్న వాటిలో కొలతల్లో వత్యాసాలు (తేడాలు) , మ్యుటేషన్ , ఆర్ వో ఆర్




దిద్దుబాట్లు , పౌర సేవలు వొస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి నెలా నిర్వహిస్తున్న రివ్యూ రెవిన్యూ అధికారుల సమావేశం వచ్చామా వెళ్ళామా అనే రీతిలో కాకుండా ఫల వంతమైన దిశలో నిర్వహించాల్సింది ఉందన్నారు. గత సమావేశంలో తీసుకున్న సూచనలను సలహాలను తదుపరి సమావేశానికి చేరుకోవాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతా రామమూర్తి ఆర్డీవోలు ఆర్ కృష్ణ నాయక్ , రాణి సుస్మిత , హౌసింగ్ పిడి ఎస్ భాస్కర్ రెడ్డి, జిల్లా సర్వే అధికారి బి లక్ష్మీనారాయణ, కలెక్టరేట్ ఏవో అలీ, 19 మండలాల తాసిల్దార్లు , కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామస్వరాజ్యం మహాత్మా గాంధీ కల

**ఆ కలను సాకారం చేయాలంటే గ్రామ స్థాయిలో ప్రజలకు అధికారం ఉండాలి**

**పంచాయతీరాజ్ దినోత్సవం: మంత్రివర్యులు కందుల దుర్గేష్ సమావేశం**

**రాజమహేంద్రవరం /నిడదవోలు ఏప్రిల్ 24సూర్య న్యూస్:** మన దేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఒక ప్రగతిశీల దినం ఏప్రిల్ 24, 1993 న రాజ్యాంగ 73వ సవరణచట్టం



ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థకు రాజ్యాంగబద్ధ స్థానం లభించింది. ఈ రోజే, ప్రజల పాలనకు ప్రజలే మార్గదర్శకం మరియు ఆధారమవ్వాలనే మహాత్మా గాంధీజీ కలకు ఆచరణాత్మక రూపం దొరికిన రోజు గ్రామస్వరాజ్యం మహాత్మా గాంధీ కల ఆ కలను సాకారం చేయాలంటే గ్రామ స్థాయిలో ప్రజలకు అధికారం ఉండాలి. స్థానిక సమస్యల పరిష్కారానికి స్థానిక పాలనే ఉత్తమ మార్గం. "పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రజాస్వామ్యానికి మార్గదర్శిగా, గ్రామీణ అభివృద్ధికి వేదికగా నిలుస్తోంది. ఈ రోజు %-% ఏప్రిల్ 24 %-% జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా, "మనం పంచాయతీలను బలోపేతం చేయాలనే సంకల్పం తీసుకోవాలి గ్రామాల్లో మౌలిక వసతులు, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు, మహిళా సాధికారత వంటి అంశాల్లో మెరుగుదల సాధించాలంటే, గ్రామస్థాయిలో పంచాయతీల సమర్థ పని తీరే కీలకం జనసేన పార్టీ స్థాపించిన రోజు నుండి ప్రజల పాలనలో ప్రజలే పాత్రధారులవ్వాలనే తత్వాన్నికి అనుగుణంగా ముందుకు వెళుతుంది. మన నాయకుడు పవన్ కళ్యాణ్ ఎల్లప్పుడూ గ్రామ స్థాయి నాయకత్వాన్ని ప్రోత్సహిస్తున్నారు. ప్రజల అభిప్రాయాన్ని ప్రధానంగా తీసుకొని పాలన సాగించాలన్నదే మా లక్ష్యంఆగస్టు 23న ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా 13,326 పంచాయతీల్లో ఒకేరోజు గ్రామ సభల నిర్వహణ ద్వారా ప్రజల పాలనలో భాగస్వామ్యాన్ని గౌరవిస్తూ, ప్రజల అభిప్రాయాలు, అవసరాలు, సంక్షేమ పథకాలపై చర్చలతో ఒక ప్రజానుగుణ పాలనా సంస్కృతి స్థాపించాం. ఇది ప్రజలతో పాలనను కలిపే చరిత్రాత్మక ముందడుగు గ్రామస్థాయిలో ప్రజాస్వామ్యం అంటే కేవలం ఓటు హక్కు మాత్రమే కాదు, ప్రతి పౌరునికి నిర్ణయాల్లో భాగస్వామ్యం కలిగించే హక్కు పంచాయతీ రాజ్ వ్యవస్థ గ్రామ ప్రజలకు స్వయం పరిపాలన సాధ్యం చేస్తూ, వారి అభివృద్ధికి దారితీసే శక్తివంతమైన సాధనం. గ్రామాలు మారితే దేశం మారుతుంది ఈ మార్పు పంచాయతీల నుండి ప్రారంభమవుతుంది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని అందరూ ప్రజాప్రతినిధులకు గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామవాసులకు నా అభినందనలు. మీ కృషితో గ్రామాలు అభివృద్ధి చెందాలి. పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రజల సమస్యల పరిష్కార వేదికగా మార్చేందుకు మేము పూర్తి స్థాయిలో కృషి చేస్తున్నామని మంత్రి తెలియజేశారు.

## జిల్లాలో చిప్పగిరి గ్రామపంచాయతీ మూడవ స్థానం

**ఆలూరు తాలూకాలో మొదటి స్థానం**






**రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 24 సూర్య న్యూస్** రాష్ట్రస్థాయి పంచాయతీరాజ్ దినోత్సవం లో భాగంగా జిల్లాకు పది మంది సర్పంచులను ఎంపిక చేయగా ఆలూరు నియోజకవర్గం లో చిప్పగిరి సెలెక్ట్ కావడం ఆశించదగ్గ విషయమని అధికారులు గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు. గురువారం కర్నూల్ లో జరిగిన రాష్ట్రస్థాయి పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా చిప్పగిరి సర్పంచ్ హాజరై ప్రసంచలు అందుకు న్నారు. కలెక్టర్ మండల స్థాయి డెవలప్మెంట్ అధికారిని, గ్రామస్థాయి అధికారిని, చిప్పగిరి గ్రామ సర్పంచ్ ను. ప్రశంసించినట్లు గ్రామ సర్పంచ్ దాసరి గోవిందరాజులు విలేకరులకు తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించుటకు తాను చేసిన కృషిని గుర్తించి జిల్లాలో మూడవ స్థానం నియోజకవర్గంలో మొదటి స్థానంలో చిప్పగిరి పంచాయతీ నిలిచినట్లు పేర్కొన్నారు. ముమ్ముందుకు అభివృద్ధికి అంకితభావంతో పనిచేసే అభివృద్ధి చేస్తానన్నారు.

## ఉగ్రదాడి అమానుషం

**మృతిచెందిన భారతీయులకు నివాళులు**




**ఆలూరు (రూరల్) ఏప్రిల్ 24 సూర్య న్యూస్:** జమ్మూ కాశ్మీర్ లోనే పహల్గాం గ్రామంలో భారతీయ పర్యాటకులపై ఉగ్రదాడి చేయటం అమలుచే చర్యకా భావిస్తూ గురువారం ఆ కాల్పుల్లో మృతి చెందిన భారతీయులకు స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద సాయిబాబా వెలు గౌండు ఆంజనేయస్వామి ఆలయ కమిటీ నిర్వాహకులు కొవ్వొత్తులతో ర్యాలీని నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శ్రీనివాసరెడ్డి రఘునాథ్ రెడ్డి రంజిత్ నాగరాజు తదితరులు మాట్లాడుతూ ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఇలాంటి దాడులకు పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గౌడు సిద్ధి లింగయ్య స్వామి లోకన గౌడు తదితరులు పాల్గొన్నారు.

### మరణించిన పెన్షనర్ల జీవిత భాగస్వామిలకు ఎన్టీఆర్ భరోసా

## సామాజిక భద్రత పెన్షన్లు

**జిల్లా వ్యాప్తంగా ఉన్న 3408: కలెక్టర్ పి ప్రశాంతి**



**రాజమహేంద్రవరం (సిటీ) ఏప్రిల్ 24 సూర్య న్యూస్:** జిల్లా కలెక్టరేట్లో జరిగిన సమావేశంలో 01.12.2023 నుండి 31.10.2024 వరకు మరణించిన పెన్షనర్ల జీవిత భాగస్వామి లకు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల వివరాలు, పెన్షనర్ల మరణ ధృవీకరణ పత్రాన్ని అప్‌లోడ్ చేసేందుకు పోర్టల్ ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి గురువారం ఒక ప్రకటనలో తెలియచేసారు. ఇటీవల అమరావతి లో జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో భాగంగా నవంబర్ తర్వాత మరణించిన పెన్షనర్ల జీవిత భాగస్వామి లకు పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందనీ తెలియ చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో 2024 నవంబర్ నెల కంటే ముందు మరణించిన వారి పెన్షనర్ల జీవిత భాగస్వామి పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించాలని కోరడం జరిగిందన్నారు. ప్రతి వారం నిర్వహించే పిజి ఆర్ఎస్ లో వితంతు, జీవిత భాగస్వామి పెన్షన్ కోసం అర్జీలు స్వీకరించడం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అటువంటి అర్హత కలిగిన పెన్షనర్ల జీవిత భాగస్వామి వారికి సమీపంలో ఉన్న సచివాలయం సిబ్బంది సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని తెలియ చేశారు. ఆమేరకు రాష్ట్ర ప్రభుత్వం 1.12.2023 నుంచి 31.10.2024 మధ్య మరణించిన పెన్షనర్ల జీవిత భాగస్వామి వివరాలు అప్లోడ్ చేయడం కోసం పోర్టల్ అందుబాటులో ఉంచినట్లు తెలియ చేశారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మీ సమీపంలోని సచివాలయం సిబ్బంది ద్వారా దరఖాస్తులను అప్లోడ్ చేసుకోవాలని కలెక్టర్ పి ప్రశాంతి కోరారు. పి జి ఆర్ ఎస్, ఇతర విధానాలలో పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్జీలను పరిశీలించి ఆయా అర్జీదారుల ద్వారా దరఖాస్తు చేసుకునేలాగా జిల్లా గ్రామీణ అభివృద్ధి, మెప్మా ఆధ్వర్యంలో క్షేత్ర స్థాయి అధికారులు సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.మండలాల వారీగా మరణ పింఛను దారుల వివరాలు 01.12.2023 నుండి 31.10.2024 వరకుఅనపర్తి 156,బిక్కవోలు 165 , చాగల్లు 152 ,దేవరపల్లి 163 ,గోకవరం 154 ,గోపాలపురం165 , కడియం 157,కోరుకొండ 217 , కొవ్వూరు127 , కొవ్వూరు అర్బన్ 42,నల్లజర్ల 176 , నిడదవోలు 142 , నిడదవోలు (పట్టణ) 60,పెరవలి151,రాజమండ్రి అర్బన్ 303,రాజమండ్రి రూరల్ 234 , రాజానగరం 241రంగంపేట 158,సీతానగరం 173 , తాళ్లపూడి106 ,ఉండ్రాజవరం 166 మరణించిన పెన్షనర్ల జీవిత భాగస్వామి లకు పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందనీ తెలియ చేయడం జరిగిందన్నారు.

## ఎల్లార్తి హజరత్ షాషా,శేక్షావలి దర్గాల దాదాలకు ప్రత్యేక ఫాతిహాలు

**హొళగుంద ఏప్రిల్ 24 సూర్య న్యూస్:** మండలంలోని ఎల్లార్తి గ్రామంలో వెలసిన భాషా, శేక్షావలి దాదాల దర్గాలలో భక్తులు గురువారం సందర్భంగా ప్రత్యేక ఫాతిహాలను చదివించారు. కుల మతాలకు అతీతంగా ఎల్లార్తి గ్రామంలో వెలసిన షేక్షావలి శాషావలి దాదాలను భక్తులు భక్తిశ్రద్ధలతో కొలుస్తూ తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. దర్గా నిర్వహణ గుత్తేదారు షాపీర్ వచ్చిన భక్తులకు దర్గా ప్రాంగణంలో మరియు





లంగర్ ఖానా వద్ద అన్నదాన ప్రసాదాలను ఏర్పాటు చేశారు. గురు శుక్రవారంలతోపాటు ఇక్కడ అమావాస్య పౌర్ణమి నందు భక్తులు అశేషంగా తరలివచ్చి స్వామివారికి తమ మొక్కుబడును తీర్చుకుంటుంటారు. ఎక్కువగా ఆంధ్ర కర్ణాటక మహారాష్ట్ర తెలంగాణ ప్రాంతాల నుండి అధికంగా భక్తులు ఇక్కడికి వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. ఇక్క డికి వచ్చిన భక్తులకు దర్గా నిర్వాహకులు, పంచాయతీ సర్పం చు, పంచాయతీ సెక్రటరీలు అన్ని సదుపాయాలను కల్పిస్తూం డటంతో పాటు పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.